TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 47 నెట్‌వర్క్ & మొత్తం ఇంచార్జ్ : గుండూర్ శ్యామ్ . ఆదివారం 04 జనవరి 2026 వెల 4:00

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సభా తీర్మానం



**హైదరాబాద్, జనవరి 03 (నిజాయితీ) :** గ్రామీణ ప్రాంత పేదలకు ఉపాధి కల్పించి, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను అందించేందుకు డా.. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2005లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోకి తీసుకు వచ్చింది. పేదరికం, నిరుద్యోగం, వలసలు, నైపుణ్యం లేని శ్రామిక వర్గాల దోపిడీ, స్త్రీ పురుషుల మధ్య వేతన అసమానతలను తగ్గించి అన్ని వర్గాల అభివృద్ధికి తెచ్చిన ఈ చట్టం 2006 ఫిబ్రవరి 2 నుంచి అమలులోకి వచ్చింది.

ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధి కల్పించి, కనీస వేతనం అందించే గ్యారంటీ ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం. గత 20 సంవత్సరాలుగా ఈ పథకం ద్వారా మన రాష్ట్రంలో లబ్ధి పొందిన వారిలో సుమారు 90 శాతం ఎస్సీలు, ఎస్టీలు, బీసీలున్నారు. వీరిలో 62 శాతం మహిళలు లబ్ధి పొందారు. దళితులు, గిరిజనులు, దివ్యాంగులు, అత్యంత వెనుకబడిన తెగలకు చెందిన ఆదివాసీలు, చెంచులు, పేద వర్గాలే ఎక్కువగా ప్రయోజనం పొందారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం విబి జి రావమ్‌జి 2025 పేదల హక్కులను దెబ్బతీసేలా ఉంది. ఈ పథకంపై ప్రధానంగా ఆధారపడ్డ గ్రామీణ ప్రాంత మహిళలు, బలహీన వర్గాల ఉపాధికి హామీ లేకుండా చేస్తోంది. పాత ఉపాధి హామీ పథకం ఆత్మను దెబ్బతీసే నిబంధనలు పేదల పాలిట శాపంగా మారనున్నాయి.. ఆ కారణంగా ఈ సభ కింద తెలిపిన విధంగా తీర్మానిస్తోంది:

1. కొత్త చట్టం పేదల హక్కులకు వ్యతిరేకంగా ఉంది. ఉపాధి హామీ చట్టం యొక్క అసలు ఉద్దేశాన్ని దెబ్బతీస్తుంది. డిమాండ్ అనుగుణంగా పనుల ప్రణాళికను తయారు చేసే విధానానికి స్వస్తి పలికింది. డిమాండ్ ఆధారిత పాత విధానాన్ని కొనసాగించాలి.
2. కొత్త చట్టం మహిళా కూలీలకు వ్యతిరేకంగా ఉంది. ఇప్పుడు అమల్లో ఉన్న %వీ+చీ=జు+ూ%లో దాదాపు 62 శాతం మహిళలు కూలీ పొందేవారు. కొత్త చట్టంలో పొందుపరిచిన పరిమిత (నార్మేటివ్) కేటాయింపుల విధానం వల్ల పని దినాలు తగ్గిపోతాయి. దీంతో పేద కుటుంబాల్లోని మహిళలు నష్టపోతారు. మహిళా సాధికారత సాధించాలంటే పాత విధానం పునరుద్ధరించాలి.
3. ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో పూర్తిగా కేంద్రమే నిధులు కేటాయించేది. కొత్త చట్టం ద్వారా కేంద్ర-రాష్ట్ర నిధుల వాటా 60:40గా మార్చటం సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది. ఇది రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతుంది. పాత నిధుల వాటా నమూనాను పునరుద్ధరించాలి..
4. మహాత్మాగాంధీ గారి పేరును ఈ పథకం నుంచి తొలగించటంతో గాంధీ గారి స్ఫూర్తిని నీరుగార్చినట్లయింది.
5. వ్యవసాయ సీజన్ లో 60 రోజుల విరామం తప్పనిసరిగా విధించడంతో భూమి లేని నిరుపేద కూలీలకు అన్యాయం జరుగుతుంది. ఉపాధి హామీ పథకాన్ని సంవత్సరం పొడవునా కొనసాగించాలి..
6. ప్రస్తుతం ఉపాధి హామీ ద్వారా 266 రకాల పనులు చేపట్టే వెసులుబాటు ఉంది. కొత్త చట్టంలో భూముల అభివృద్ధి వంటి శ్రమ ఆధారిత పనులు తొలిగించటంతో చిన్న సన్నకారు రైతులు, దళితులు, గిరిజనులు నష్టపోతారు. ఇప్పుడున్న పనుల జాబితాను యథాతథంగా అనుమతించాలి..

ఈ విషయాలన్నీ పరిగణనలోకి తీసుకొని, ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టంలో నిర్దేశించిన ఉద్దేశాలు, లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని కూలీ కుటుంబాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మహాత్మగాంధీ ఎన్ఆర్ఇజిఎ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని ఈ సభ తీర్మానిస్తుంది. మేడారం జాతరకు స్పెషలిస్ట్ వైద్యులు ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ హరీష్ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మేడారం జాతర విధులలో ప్రభుత్వ వైద్యశాలలలోని స్పెషలిస్ట్ వైద్యులను నియమించుకోవాలని నిర?యించారు. ములుగు జిల్లాకు దగ్గరగా ఉన్న ములుగు, నర్సంపేట, భూపాలపల్లి మెడికల్ కళాశాలల మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల స్పెషలిస్ట్ వైద్యులను డిప్యుటేషన్ చేసుకోవాలని నిర?యించారు. వైద్య సిబ్బందిని, టెక్నీషియన్లను పూర్తిస్థాయిలో డిప్యూట్ చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

## పరిషత్ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు : మంత్రి సీతక్క



**హైదరాబాద్, జనవరి 03 (నిజాయితీ) :** ఇద్దరు పిల్లలకు మించి సంతానం ఉంటే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అన్న నిబంధనను తొలగిస్తూ సవరణ చేశారు. శనివారం శాసనసభలో పంచాయతీరాజ్ చట్టంలోని 21 వ సెక్షన్ సవరణ బిల్లును మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించి గతంలో ఆర్డినెన్స్ జారీ కాగా శనివారం మంత్రి సీతక్క బిల్లు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రతను పాటిస్తున్నాయని, అదే ఉత్తరాది రాష్ట్రాల్లో అటువంటి పరిస్థితులు లేవనిఅన్నారు. దీంతో దక్షిణాది రాష్ట్రాలపై ఉత్తరాది రాజకీయ ఆధిపత్యం పెరుగుతోందని చెప్పారు. మన రాష్ట్రంలో జనాభా నియంత్రణ పూర్తిస్థాయిలో పాటించడం వల్ల జనాభా తగ్గిపోయే అవకాశం ఉందని,

భవిష్యత్తు దృష్టిలో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలకు మించి ఉండకూడదని నిబంధనను తొలగిస్తున్నామని శనివారం శాసనసభలో మంత్రి సీతక్క ప్రకటించారు. సభలో సభ్యులంతా మా నిర్ణయాన్ని స్వాగతించారంటూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తుల్లో అవసరం ఉంటే మరో విధంగా నిబంధనలను పెట్టుకుందామని సూచించారు. అలాగే వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలంలోని జైన్ తిరుమలాపూర్ గ్రామ పేరును జయన్న తిరుమలాపూర్ గా మార్చే బిల్లును మంత్రి సీతక్క శాసన సభలో ప్రవేశపెట్టారు. అనంతరం పబ్లిక్ సర్వీస్ కమిషన్ బిల్లును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కఅసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

## బంగ్లాదేశ్‌లో ఆగని హింస.. హిందూ వ్యాపారి మృతి

**ఢాకా, జనవరి 03 (నిజాయితీ) :** బంగ్లాదేశ్‌లో మరో హిందువు ప్రాణాలు కోల్పోయాడు. ఇటీవల ఖోకన్ చంద్రదాస్ (50) అనే వ్యాపారిపై కొందరు దుండగులు దాడి చేసి నిప్పంటించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునేందుకు నాడు చెరువులో దూకిన ఆయన, తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈమేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు , మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా, మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువు లోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి ,ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని ,ఆయనపై దాడి ఎందుకు చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమాదాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమం లోనే దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరగ్గా,ఆయన తాజాగా మరణించాడు. బంగ్లాదేశ్‌లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది

## దర్యాప్తు సంస్థలకు గడువు ఐచ్ఛికమే: సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, జనవరి 03(నిజాయితీ) :** కేసుల దర్యాప్తుపై కోర్టులు గడువు విధించడం తప్పనిసరి నిబంధన కాదు. అసాధారణ చర్యనే అని సుప్రీంకోర్టు తెలిపింది. దర్యాప్తు సంస్థలకు గడువుల ఖరారు విషయంలో న్యాయమూర్తులు సంజయ్ కరోల్, ఎన్‌కె సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ విషయం స్పష్టం చేసింది. దర్యాప్తు గడువు విధించడం అనేది కోర్టులు వాటి తీవ్రతను బట్టి ఒక్కోసారి చురుగ్గా సాగించేందుకు జారీ చేయడం జరుగుతుంది. అసాధారణ జాప్యం అన్యాయానికి దారితీస్తుంది కాబట్టి దీనిని నివారణ చర్యగా మందుగా భావించరాదని కూడా ధర్మాసనం తెలిపింది. కేవలం దర్యాప్తు వేగవంతానికి తీసుకునే చర్యగానే భావించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో తప్పుడు పత్రాలతో ఆయుధ లైసెన్సులు పొందిన కేసులో నిందితులకు ఉపశమనం విషయంపై పోలీసు దర్యాప్తునకు అలహాబాద్ హైకోర్టు గడువు విధించింది. ఈ ఆదేశాల అంశం దర్యాప్తు విషయంలో ప్రమేయం లేదా, ఒత్తిడి పెంచడం కిందికి వస్తుందనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో విచారణకు వచ్చింది. దీనిపై రూలింగ్ వెలువరించారు. కొన్ని కేసుల విచారణలో పురోగతి లేదా జాప్యం గురించి అడపాదడపా కోర్టులు జోక్యం చేసుకోవడం అనేది రాజ్యాంగ పద్ధతి అవుతుంది. కేసుల దర్యాప్తు లో జాప్యం అనేదే కోర్టుల ధిక్కారం పరిధికి వస్తుంది కాబట్టి స్పందనకు వీలుంటుంది. అయితే ఇది అన్ని కేసులకు వర్తించకపోవచ్చు. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలకు సంబంధించి వాటి స్వరూపాన్ని గుర్తించి కొట్టివేయడం జరుగుతుందని ధర్మాసనం తేల్చిచెప్పింది.

## పాక్ తైమూర్ క్షిపణి పరీక్ష విజయవంతం : పాకిస్థాన్ వైమానిక దళం




**జనవరి 03 (నిజాయితీ) :** శనివారం తమ దేశీయ నిర్మిత తైమూర్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించాయి. ఈ తైమూర్ క్షిఫణి ఆయుధ వ్యవస్థతతో 600 కిలో మీటర్ల దూరంలోని లక్షాన్ని ఛేదించేందుకు వీలుంది. దీనిని నమూనాత్మకంగా పాక్ వైమానిక దళం పరీక్షించుకుంది. ఇందులో అంతా సజావుగా ప్రక్రియ ముగిసిందని, విజయవంతం అయిందని అధికారికంగా ప్రకటించారు. ఈ పరీక్ష నిర్వహణ విజయవంతం కావడంతో దేశ గగనతల , రక్షణ సమర్థత విషయంలో గణనీయ మైలురాయి అవుతుందని పాకిస్థాన్ సైనిక వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. అత్యంత అధునాతన ఛోదక నిర్మాణ వ్యవస్థతో ఈ క్షిపణి బలోపేతంగా ఉందని వివరించారు. తక్కువ ఎత్తులో కూడా ఇవి దూసుకువెళ్లగలవు . ప్రతికూల వాతావరణ పరిస్థితులు, శత్రు క్షిపణి రక్షణ వ్యవస్థలను ఎదుర్కొని నిలవగలవని సైనిక వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి.

## గొప్పలు చెప్పిన రుద్రమ చెరువు రిజర్వాయర్ ఎక్కడ?: కల్వకుంట్ల కవిత

**సూర్యాపేట, జనవరి 03 (నిజాయితీ) :** సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో ఉన్న రుద్రమ చెరువును రిజర్వాయర్‌గా మారుస్తామని గత ప్రభుత్వం రెండు ఎన్నికల్లో హామీలు గుప్పించి నేటికీ ఆచరణలో పెట్టకపోవడంపై తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. జనం బాట కార్యక్రమంలో భాగంగా వెలుగుపల్లిలోని రుద్రమ చెరువును జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి, నాయకులతో కలిసి శనివారం ఆమె పరిశీలించి మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం ఆ నాయకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ చెరువు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, సుమారు ఒక కిలోమీటర్ నర మేర కాల్వను తవ్వితే గోదావరి జలాలు ఈ చెరువులోకి వస్తాయని అన్నారు. ఆపరేషన్ మెయింటెనెన్స్ కింద పదేండ్లు పరిపాలించిన బిఆర్ఎస్ గాని, రెండేళ్లుగా పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క నిధులు రాకపోవడం శోచనీయమని అన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే ఆయకట్టులోని రైతన్నలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ నియోజకవర్గ ఎంఎల్ఎగా ఎన్నికైన సామెల్ పలు దఫాలుగా ఈ చెరువును పరిశీలించి రిజర్వాయర్ చేస్తానని, లక్నవరం చేస్తానని చెప్పడం తప్ప చేసింది లేదని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత రైతన్నల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రిజర్వాయర్లను కట్టే విధంగా చొరవ చూపాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం ఎందుకు? తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణంలో ఆగిపోయిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను వెంటనే పూర్తి చేయాలని కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనం బాట కార్యక్రమంలో భాగంగా శనివారం నియోజకవర్గ కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో నియోజకవర్గ పర్యటనకు వచ్చిన సందర్భంగా కెసిఆర్ 30 పడకల ఆసుపత్రిని వంద పడకలు చేస్తానని ఇచ్చిన హామీ మేరకు నాడు శంకుస్థాపన చేయగా..



తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే సామెల్ రెండుసార్లు శంకుస్థాపనలు చేసి పనులు మొదలుపెట్టారని అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం కావచ్చు, లేదా కాంట్రాక్టర్‌కు సరైన సమయంలో నిధులు రాక ఈ భవనం అర్ధంతరంగా ఆగిపోయిందని అన్నారు. వంద పడకల ఆస్పత్రి నిర్మాణం సంవత్సరాలు గడుస్తున్నా పూర్తికాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.

ఆస్పత్రి పనులు నిలిచిపోవడం వల్ల ప్రజలకు సరైన వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే నిధులు విడుదల చేసి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వ వైఖరి మారాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసే నివాళు లర్పించి, మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు.

TGTEL/25/A3750 ... నిజమే ...

నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

## మహా శివరాత్రి ఏర్పాట్లు కట్టుదిట్టం చేయాలి.

### ఆలయ ఈఓ శ్రీనివాస్ రావు



**శ్రీశైలం, జనవరి 03 (నిజాయితి) :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శనివారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 8 నుంచి 18 వరకు జరిగే ఉత్సవాలకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈసారి భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున గత ఏడాదితో పోలిస్తే 20–30 శాతం అదనపు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తాగునీరు, మరుగు దొడ్లు, పారిశుద్ధ్యం, క్యూలైన్లు, పార్కింగ్, అన్నప్రసాదం, లడ్డు కౌంటర్లపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని తెలిపారు.

## సావిత్రి బాయి స్ఫూర్తితో అసమానతలకు వ్యతిరేక పోరాటాలు

### -జోగులాంబ గద్వాల జిల్లాసి.ఐ.టి.యు.

**గద్వాల్ల, జనవరి 03 నిజాయితి :** సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేస్తామని సిఐటీ యూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని స్థానిక సిఐటీయు జిల్లా కార్యాలయంలో సావిత్రి బాయి పూలే 195 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్త్రీ లకు అన్ని రంగాలలో సమాన హక్కులు అవకాశాల కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాయి పూలే అని సి.ఐ.టి.యు యూనియన్ అన్నారు. మనువాదులు మత విశ్వాసాలు రుద్దు తూ,నిరక్షరాస్యత,మూఢనమ్మకాలు అజ్ఞానం పట్టి పీడిస్తున్న ఆనాటి కాలంలోనే బ్రాహ్మణ ఆధిపత్య సమాజానికి వ్యతిరేకంగా,సాంప్రదాయ వాదుల నిర్బంధాలు, నిరంకుశ దాడులను ఎదిరించి స్త్రీ విద్య కోసం తన జీవి తాన్ని ధారపోసారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు స్థాపిం చి,ఎంతో మంది మహిళలకు ఆసరాగా నిలిచారని, ప్లేగు వ్యాధితో అల్లాడుతున్న ప్రజలను తన సొంత బిడ్డలుగా ఆదరించి మిషనరీలు స్థాపించి బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు. నేటి కాలంలో వారి స్త్రీలను కుటుంబాలకు చెందిన ఆస్తులుగా భావించే విధానాలకు స్వస్థి పలకాలని అన్నారు. సమాజం ఆధునికత చెందిన నేటి కాలంలో కూడా ఇప్పటికీ మహిళలపై సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీ ఆగడం లేదన్నారు. సమాజంలో లింగ వివక్షత ఇంకా తొలగిపో లేదని,అట్టడుగు కులాలకు చెందిన స్త్రీలు సమాజంలో గౌరవప్రదమైన హోదాకు నోచుకోవడం లేదని, దశాబ్దాల నుండి ప్రభుత్వాలు వేట్టి చాకిరీ చేయించుకుంటున్న గాని వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని విమర్శించారు. పురుషుల పరోక్ష పెత్తనం పెరిగి రిజర్వేషన్ల అర్థమే మారిపో యిందని అన్నారు. నాడు విద్య ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని సావిత్రి బాయి పూలే గారు ఆశిస్తే, నేటి ప్రభుత్వాలు విద్యను ప్రైవేటీక రించి విద్యకు ప్రజల ను దూరం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు మనువాదులు ఎన్ని ఆటంకాలు సృష్టించిన సావిత్రిబా యి పూలే సమరశీల పోరాటంతో స్త్రీజాతి అభివృద్ధి కోసం ఏ విధంగా పోరాడిందో నేడు అదే స్ఫూర్తితో, నేటి ప్రభుత్వాలు కాంట్రాక్టు, ఔట్సో ర్సింగ్,స్కీం వర్కర్ల పేరుతో కార్మికు లను దోచుకునే శ్రమ దోపిడీ విధా నాలకు వ్యతిరేకంగా, సమాన పనికి సమాన వేతనాలను సాధించడం కోసం మహిళలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ టీయూ జిల్లా సహాయ కార్యదర్శి సునీత,ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షు లు పద్మ, కేబి సునీత, లక్ష్మి, పద్మ, సునీత, జయమ్మ,శ్రీదేవి, విద్యార్థి నులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శనేశ్వర స్వామికి పుష్య పౌర్ణమి పూజలు



**నాగర్‌కర్నూల్, జనవరి 03 (నిజాయితి) :** శ్రీ విశ్వవసు సంవత్సరం పుష్య మాసం శుక్లపక్షం పౌర్ణమి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వైభవంగా జరిగాయి. శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనీశ్వర స్వామి జన్మ నక్షత్రం పుష్యమి కావడంతో ఈ పుష్య మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంత ృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయనఅన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు ఈ పుష్య మాసంలో జనవరి నెలలో 10,17 తేదీలలో శనివారాలు వస్తాయని, అదేవిధంగా పుష్యమి నక్షత్రం ఉన్న రోజు, అమావాస్య రోజు స్వామివారిని కోలవడం ఇంకా విశేష ఫలితం అని, స్వామివారినీ ఇష్టమైన నువ్వుల నూనె,నువ్వులు బెల్లము,జమ్మి ఆకు,నల్లని వస్త్రాలు,నీలిరంగు జిల్లేడు పూలతో పూజించడంతో, దానం చేయడంతో స్వామివారి అనుగ్రహం ప్రాప్తిస్తుందని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య,అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం

**గద్వాల్త, జనవరి 03 (నిజాయితి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమవాస్య రోజున మొక్కుబడి ఉన్న దాతల నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప అని భావించి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో పురందర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భాగంగా నేడు అన్నదాతలు: సద్దలోనిపల్లి గ్రామంలో ఉన్న క్రికెట్ క్రీడాకారులు అందరూ కలిసి తమ బహుమతిలో కొంత రుజుము సేకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం మొక్కు చెల్లించుకున్నారు. స్వామివారి ఆశీస్సులతో తమకు భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు చేకూరాలని వారు ఆకాంక్షించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అర్చకులు కృష్ణయ్య, పాండు స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎయిర్టెల్ సిగ్నల్ సైట్‌ను పరిశీలించిన ఆలయ కమిటీ చైర్మన్



**మద్దిమడుగు, జనవరి 03 (నిజాయితి) :** ఈ రోజు మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆవరణలో ఎయిర్టెల్ సిగ్నల్ సైట్ దగ్గరికి వెళ్లి పరిశీలించడం జరిగింది అదేవిదంగా సిగ్నల్ పనులు త్వరగా ఏర్పాటు 15,నుంచి 20రోజులో పూర్తి చేసి ఓపెనింగ్ చేయాలనీ ఎయిర్టెల్ సిగ్నల్ అధికారులకు ఆదేశించడం జరిగింది కార్యక్రమం లో మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ దేశవత్ రాములు నాయక్, దేశవత్ చందు సార్ గారు మరియు ఆలయ కమిటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్ల రెడ్డి నాగిరెడ్డి సుబ్బదాస్ శ్రీనివాసులు పాల్గొన్నారు

## మేదమోని మల్లేష్‌కు 'భారత్ విభూషణ్'



**నాగర్‌కర్నూల్, జనవరి 03 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ కుమార్, మరియు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఏ. రమేష్ కుమార్ చేతుల మీదుగా, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మిస్టర్ మేదమోని మల్లేష్ 'నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్' వారి భారత్ విభూషణ్ అవార్డు – 2026 అందుకున్నారు. ట్రైనర్‌గా, స్పీకర్‌గా అనేక పాఠశాలలు, కళాశాలల్లో మోటివేషనల్ సెషన్లు నిర్వహిస్తూ, వందలాది మంది జీవితాల్లో సానుకూల మార్పు తెచ్చినందుకు గాను ఆయనకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఇతరుల ఉన్నతి కోసం ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు.

## అధికారుల సమన్వయంతో పంచాయతీ ఎన్నికలు విజయవంతం

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ జనవరి 03 (నిజాయితి) :** అధికారుల సమన్వయంతోనే గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు దశల్లో నిర్వహించిన రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవం తం చేయడంలో ప్రతి అధికారి కృషి ఎనలేనిదని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గ్రామపంచాయతీ ఎన్నికల విజయోత్సవ అభినందన సభను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, అన్ని స్థాయిల అధికారులను, సిబ్బందిని అభినందించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు అందరు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, జిల్లా పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించి తక్కువ సమయంలోనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించగలిగారని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ప్రతి నోడల్ అధికారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వారి వారి ఆధ్వర్యంలో అప్పగించిన పనులను సజావుగా పూర్తిచేస్తూ ఎన్నికల నిర్వహణలో ముందు నిలిచారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు సమర్ధంగా అందజేస్తే ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు రావని మన జిల్లాలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులను సమర్ధవంతంగా అమలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా జిల్లాలో మంచి పేరు వచ్చేలా సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పనిచేయడం ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పని చేసేలా కలెక్టర్ నాయకత్వం వహిస్తూ, అధికారులను సమన్వయంతో పని చేసేలా పర్యవేక్షించడం వల్లే ఎన్నికలను ఇంత విజయవంతం చేయగలిగామని అదనపు కలెక్టర్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ ను శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈవో, గోపాల్ నాయక్, ఆర్డీవోలు తాసిల్దార్లు ఎంపీడీవోలు జిల్లా అధికారులు ఎన్నికల విధులు నిర్వహించిన నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గందరగోళంగా మున్సిపల్ ఓటర్ ముసాయిదా.!

### సవరణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నాం : మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి




**నాగర్‌కర్నూల్, జనవరి 03 (నిజాయితి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విడుదల చేసిన ముసాయిదా ఓటర్ జాబితాలో గందరగోళం నెలకొంది. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో మున్సిపల్ అధికారులు ఓటరు జాబితా విడుదల చేశారు. కాగా పలువురు ఓటర్ల పేర్లు ఒక వార్డు నుంచి మరో వార్డుకు బదిలీ కావడంతో ఓటర్లు అయోమయంలో పడ్డారు. ఓటర్ జాబితా ముసాయిదానం ఆయా వార్డుల వారిగా ప్రతి ఓటర్కు చేరే విధంగా ఏర్పాట్లు చేయకపోవడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. ఓటర్లంతా మున్సిపాలిటీ కార్యాలయానికే వచ్చి సరిచూసుకోవాలని చెప్పడంతో పాటు ముసాయిదా పత్రాలు కూడా విరివిగా ఏర్పాటు చేయకపోవడంతో చిన్న అక్షరాలతో ఇంగ్లీషులో ఓటర్ జాబితా విడుదల చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క ఓట్లు గల్లంతయాయని ప్రచారం పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరిలో ఆందోళన మరింత పెరిగింది. మున్సిపల్ కౌన్సిలర్లుగా పోటీకి దిగేందుకు సిద్ధమైన కొందరు ఆశావాహులు ఉద్దేశపూర్వకంగానే కొన్ని నూతన ఓటర్ నమోదు, చేర్పులు మార్పులు వంటివి వారికి అనుకూలంగా మార్చుకున్నారా అన్న అనుమానం వ్యక్తం అవుతుంది. ఈ నేపథ్యంలో ఓటర్ జాబితా సవరణల కోసం ఇప్పటివరకు మొత్తం 51 దరఖాస్తులు అందినట్లు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. వీటిలో 28 దరఖాస్తులను ఇప్పటికే పరిష్కరించగా, మిగిలిన 23 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు.

ఓటర్ జాబితాలో పేరు చేర్పు, తొలగింపు, సవరణలు అవసరమైన వారు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని కమిషనర్ తెలిపారు. ఆదివారం రోజున కూడా ఫిర్యాదులు స్వీకరిస్తామని, ఈ నెల 10న తుది ఓటర్ జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## మహిళల విద్యాభివృద్ధికి తొలితరం మహిళా సావిత్రిబాయి పూలే

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్



**నాగర్‌కర్నూల్, జనవరి 03 (నిజాయితి) :** ఆమె స్ఫూర్తిని నేటితరం మహిళా ఉపాధ్యాయురాలు అందిపుచ్చుకోవాలి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నాగర్ కర్నూల్, డిఇఓ రమేష్ కుమార్ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం,కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసినపోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజికకట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని,అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్టు విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి అధికారికంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని 15 మంది ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మహిళా ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

**నాగర్‌కర్నూల్, జనవరి 03 (నిజాయితి) :** ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం నాగర్ కర్నూల్ జిల్లా టి.ఎన్.జి.ఓ కార్యాలయాలంలో నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి షర్ఫుద్దీన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ప్రతి ఉద్యోగి ఆమెను ఆదర్శంగా తిసుకొవాలని,సమాజంలో తమవంతు అక్షరాస్యతను అభీవృద్ధి చెయ్యటం లో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాగం కావాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ కరీముల్లా, ఆర్గనైజింగ్ కార్యదర్శి రెడ్డి రామ్, నాగర్ కర్నూల్ యూనిట్ కార్యదర్శి ఎం.సురేష్ కుమార్,రామకృష్ణ ,ట్రెజరర్ యాదగిరి ,డీసీ మెంబర్ ఎం.ఆనంద్,బిజినేపల్లి యూనిట్ అధ్యక్షులు కళ్యాణ్ కృష్ణారావు సభ్యులు పెద్దయ్య , మొగులాల్,జితేందర్,సంజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం



**మెదక్ రూరల్, జనవరి 03 :** రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నా రు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా హవేలీ ఘన్ పూర్ ఉన్నంత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొని వారు మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధికారులు రవితేజ, నరేష్, శ్రీలత, ఉపాధ్యాయులు చల్ల రవీందర్, దెవులా రాజేశం, అశోక్, మధురాక్షి, జ్యోతి, రజని, ఎల్లమ్మ, ప్రతిభ, సుజాత, ఫయాజ్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# అంతరాష్ట్ర నకిలీ బంగారం దొంగల ముఠా అరెస్ట్



**నల్లగొండ సిటీ, జనవరి 03 :** అంతరాష్ట్ర నకిలీ బంగారం దొంగల ముఠా సభ్యులను నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి రూ. 1.5 లక్షల నగదు, 6 సెల్ ఫోన్స్, అర కేజీ నకిలీ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి శనివారం వెల్లడించారు. 16 డిసెంబర్, 2025న నల్లగొండ వన్ టౌన్ పట్టణ పరిధి నెహ్రూగంజ్ ప్రాంతంలోని వినాయక కిరాణా షాపు వద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చి కిరాణా సామను తీసుకున్నారు. ఈ క్రమంలోనే దుకాణ యజమానితో పరిచయం చేసుకుని, మాటలు కలిపి పాత బంగారం తక్కువ ధరకు రూ.15 లక్షల విలువైన బంగారం కేవలం రూ.5 లక్షలకే ఇస్తామని నమ్మించారు.నమ్మిన షాప్ యజమాని బ్యాంక్ వద్దకు తీసుకెళ్లి రూ.5 లక్షలు డ్రా చేసి వారికి ఇచ్చాడు. కాగా వారు అతడికి నకిలీ బంగారాన్ని అంటగట్టారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం తన (డీఎస్పీ శివరాం రెడ్డి) ఆధ్వర్యంలో వన్ టౌన్, సీసీఎస్ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని నిందితులు ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు రైడ్ చేసి వారిని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులు ఏడుగురు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారుగా వెల్లడించారు. ఏ1-రమేశ్ కుమార్ (30), ఏ2-పురన్ కుమార్ (ప్రస్తుతం పరారీలో ఉన్నాడు), ఏ3-రాజా రామ్ (38), ఏ4-మహేంద్ర కుమార్ (19), ఏ5-మానా రామ్ (38), ఏ6-సురేశ్ కుమార్ (28), ఏ7- దేవా రామ్ (45). వీరు ప్లాస్టిక్ వస్తువుల అమ్మకం పేరుతో పట్టణ శివారులోని కతాలగూడెం శివారులో గుడిసెలు వేసుకుని కుటుంబ సభ్యులతో జీవిస్తున్నట్లు చెప్పారు. కేసును విజయవంతంగా చేధించిన డీఎస్పీ శివరాం రెడ్డి, వన్ టౌన్ సీఐ రాజ శేఖర్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ విజయ్ కుమార్, వన్ టౌన్ ఎస్ఐలు లచ్చిరెడ్డి, వెంకట నారాయణ, సిబ్బంది విషు?, రబ్బానీ, అంజయ్య, సిసిఎస్ సిబ్బంది వహీద్, దస్తగిరి, మహేశ్, నాగరాణిని ఎస్పీ అభినందించారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




**ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 3 :** జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం సావిత్రిబాయి పూజలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సరస్వతి, అలీబీన్ అహ్మద్, సర్పంచ్‌లు పోచయ్య, లక్ష్మి, నిసార్, వెంకన్న, రవి, శ్రీను, నారాయణ, జావేద్, ఇస్లాం, సాజీద్, శంకర్, ఎతె శ్యాం, ఉమ, సుప్రజ, సంగీత తదితరులు పాల్గొన్నారు. అలాగే బాపునగర్‌లో బీజేపీ నాయకులు అరిగెల నాగేశ్వర్‌రావు నివాసంలో శనివారం బీజేపీ నాయకులు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరాజ్, దీపక్‌రావ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే లుంబినీ దీక్ష భూమి, బుద్దవిహార్‌లో సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నాయకులు హొక్టుజీ, సుధాకర్, తుకరాఅం, వినోద్, పెంటయ్య, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎస్టీ హాస్టల్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జీసీడీఓ శంకుతల పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ శివకృష్ణ, హెచ్‌డబ్ల్యూఓ అలీ, ఏఎన్‌ఎం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు



**జైపూర్, జనవరి 3 () :** భక్తుల సౌకర్యార్ధం ఆలయ అభి వృద్ధికి చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొ న్నారు. శనివారం మండలంలోని వేలాలలో గల గట్టు మల్లన్న స్వామి ఆల యాన్ని కలెక్టర్ కుమార్ దీపక్, డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డితో కలిసి సందర్శించారు. మల్లన్న స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఎంపీ మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివద్ధికి అధికారుల స మన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. రహదారి ఏర్పాటుకు అవసర మైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియను త్వరగా చేపట్టాలని సూచిం చారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఎం పీల్యాడ్స్ కింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి పనులు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వేలాల గ్రామ సర్పం చు డేగ స్వప్ననగేష్, డిప్యూటి తహసీల్దార్ సంతోష్, ఇందారం కార్యదర్శి సుమన్ పాల్గొన్నారు.

# నీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో గళమెత్తిన బీజేపీ ఎమ్మెల్యేలు




**హైదరాబాద్, జనవరి 3:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు కొనసాగుతున్నాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా బీజేపీ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా నీటిపారుదల ప్రాజెక్టులు, నిర్వాసిత రైతులకు పరిహారం, సాగునీటి సౌకర్యాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు బీజేపీ ఎమ్మెల్యేలు. చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతుల సమస్యలను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సభలో లేవనెత్తారు.చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూములకు లక్షల రూపాయలే పరిహారం ఇస్తామన్నారని గుర్తుచేశారు. పదేళ్లు అయ్యిందన్నారు. నీళ్లు రాలేదని.. పరిహారం రాలేదని ఆదిలాబాద్ రైతులు పాద యాత్రగా హైదరాబాద్‌కు వచ్చారని తెలిపారు. ప్రభుత్వం నిధు లు విడుదల చేసి వెంటనే భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వా లని ప్రభుత్వానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. జైనాథ్‌పూర్ ప్రాజెక్టుపై సిర్పూర్ ఎమ్మెల్యేజైనాథ్‌పూర్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కోరారు. నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని... ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రిని కలిసినా ఫైళ్లు కదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రెండు మండలాల్లో సాగునీరు అందుతుందన్నారు. రైతులకు భారీ లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాణహిత-చేవెళ్లను ప్రాజెక్ట్‌ను పూర్తి చేయండి: ముథోల్ ఎమ్మెల్యేప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ డిమాండ్ చేశారు. అలాగే ప్రిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు.నిజాంసాగర్‌ను కాలువల ఆధునీకరణపై.నిజాంసాగర్ ప్రాజెక్టు కాలువల ఆధునీకరణకు రూ.2,000 కోట్లు కేటాయించాలని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. రెండు వేల కోట్లు విడుదల చేస్తేనే నిజాంసాగర్ కాలువల ఆధునీ కరణ సాధ్యమవుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, స్వరాష్ట్రంలోనూ నిజామా బాద్ జిల్లా తీవ్రంగా నష్టపోయిందని విమర్శిం చారు. గత రెండు సంవత్సరాలుగా నీటిపారుదల శాఖ మంత్రి నవ్వుతూనే ఉన్నారని, కానీ సమస్యలపై స్పష్టమైన చర్యలు లేవని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆరోపించారు.

# మావోల్లో మిగిలింది 17 మందే: డీజీపీ



**హైదరాబాద్, జనవరి 3:** మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించి తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి కీలక వివరాలు వెల్లడించారు. శనివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన డీజీపీ.. గెరిల్లా ఆర్మీ ముఖ్య నాయకుడు బడ్సే సూక్కా అలియాస్ దేవాతో పాటు 17 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు. వీరితో పాటు.. తెలంగాణకు చెందిన రాజిరెడ్డి, అతని భార్య.. ఇద్దరూ లొంగిపోయారని తెలిపారు. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వ్యక్తి దేవా అని.. ఎన్ఐఏ నుంచి దేవా పైన రూ. 75 లక్షల రివార్డ్ ఉందని చెప్పారు. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్య, మంకు, అండా ఇలా మొత్తం 20 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు.లొంగిపోయిన వారిలో తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ అడ్లూరి ఈశ్వరి ఉన్నారని తెలిపారు. 2ఎల్‌ఎంజీ, అమెరికన్ మేడ్ కోల్ట్ గన్, ఇజ్రాయెల్ మేడ్ టవర్ వేపన్, 8 ఏకే47 గన్స్, 8 ఎస్ఎల్ఆర్ వెపన్స్, 4 బ్యారెల్ గ్రానైడ్ లాంచర్స్ సమర్పించినట్లు డీజీపీ తెలిపారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చివేసే హేమోనిషాన్ 19 సైతం మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ వెల్లడించారు.ఇక పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మందికి పైగా మావోయిస్టులు ఉండేవార ని.. ఇప్పుడు వారి సంఖ్య 66కు చేరిందన్నారు డీజీపీ. ఈ సంఖ్యను బట్టిచూస్తే పీఎల్‌జీ పూర్తిగా క్షీణించినట్లు అర్థమవు తోందన్నారు. రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా ఒక్కరు మాత్రమే తెలంగాణ స్టేట్ కమిటీ వారు మావోల్లో మిగిలారని వివరి ంచారు. సీఎం పిలుపుతో మావోయిస్టులు లొంగిపోతున్నారని డీజీపీ తెలిపారు. డివిజన్ సభ్యులకు రూ. 5 లక్షలు, ఏరియా సభ్యులకు రూ. 4 లక్షలు, మిగతా సభ్యులకు రూ. 1 లక్ష రివార్డు అందజేస్తున్నట్లు తెలిపారాయన. మొత్తంగా లొంగిపోయిన వారికి రూ. 1.80 కోట్లు రివార్డు అందిస్తామన్నా రు. తక్షణ సాయంగా రూ. 1 లక్షల చొప్పున ఇస్తున్నట్లు డీజీపీ తెలిపారు.ఇప్పటి వరకు 576 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు. తమకున్న సమాచారం ప్రకారం మావోయిస్టుల్లో తెలంగాణ నుంచి 17 మంది సభ్యులు మాత్రమే ఉన్నారన్నారు. ఐదుగురు సెంట్రల్ కమిటీలో, నలుగురు స్టేట్ కమిటీ వారు ఉన్నట్లు డీజీపీ చెప్పారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు

# తెలుగు రాష్టాల్లో సంచలనం డ్రగ్స్ కేసులో బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్




హైదరాబాద్, జనవరి3 :భాగ్యనగరంలోని నార్సింగి ప్రాంతంలో శనివారం పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సోదా ల్లో బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమా రుడు సుధీర్‌రెడ్డి డ్రగ్స్ తీసుకున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో సుధీర్‌రెడ్డిని నార్సింగి పోలీసులు అదుపులోకి తీసుకుని చెక్ చేశారు.ఈ పరిశీలనలో సుధీర్‌రెడ్డికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారణ అయ్యింది. వెంటనే ఆయనని అరెస్ట్ చేసి, డీ-అడిక్షన్ సెంటర్‌కి తరలించారు. సుధీర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం సుధీర్‌రెడ్డిని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఆయనకు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్‌రెడ్డి డ్రగ్స్ కేసు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఈ ఘటన స్థానికంగా కలకలం స ృష్టించింది. ఈ నేపథ్యంలో రాజకీయ కుటుంబ సభ్యుల డ్రగ్స్ వినియోగంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇలాంటి ఘటనలు బయటకు రావడంతో యువతపై ప్రభావం చూపించే డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు.

# ఇదెక్కడి సభ ఇదెక్కడి సంప్రదాయం : బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫైర్



**హైదరాబాద్, జనవరి 3:** అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలిని దేశమంతా చూసిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రశ్నోత్తరాలలో సీఎం గంటన్నర సేపు మాట్లాడటం శాసన సభ చరిత్రలో లేదన్నారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లా వాడుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్య లపై సమాధానం చెప్పకుండా ముఖ్యమంత్రి ఇష్టా రాజ్యంగా మాట్లాడారని మండిపడ్డారు. కేసీఆర్ చావు కోరుకోవటం... హరీష్ రావును బాడీ షేమింగ్ చేయటం తప్ప సమాధానం చెప్పలేదన్నారు. ముఖ్యమంత్రి నోట్లో మూసి కంపు పెట్టుకొని హరీష్ రావు మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని ఫైర్ అయ్యారు.స్పీకర్ కూడా ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వనని మాట్లాడారని తెలిపారు. ఇదెక్కడి సభ... ఇదెక్కడి సంప్రదాయం అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి భజన చేయటానికి తాము అసెంబ్లీకి రావాలా అంటూ నిలదీశారు. అందుకే అసెంబ్లీని బహిష్కరించామని చెప్పుకొచ్చారు. ఇప్పుడైనా కనువిప్పు కలిగి వచ్చే శాసనసభా సమావేశాల్లో అయినా తమకు మైక్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2016లో కేసీఆర్ పీపీటీకి కాంగ్రెస్ సభ్యులు హాజరుకాలేదని గుర్తుచేశారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్.. ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆనాడు కాంగ్రెస్ లేఖ రాసిందని తెలిపారు. ఇప్పుడు అధికారంలో ఉండి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వటం ద్వంద్వ విధానాలకు నిదర్శనమంటూ వ్యాఖ్యలు చేశారు. అవకాశం ఇస్తే అవమానాలను దిగమింగుకొని ప్రజల కోసం పీపీటీ కోసం అసెంబ్లీకి వెళతామని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు

# దావరి పుష్కరాలు వైభవంగా నిర్వహించాలి



**జగిత్యాల, జనవరి3 :** గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వ హించేందుకు ప్రణాళికలు రూపొందిం చాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో కలెక్టర్ సత్య ప్రసాద్‌తో కలిసి అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహిం చేందుకు ముందస్తు ఏర్పా ట్లు చేసుకోవాలని ఆదేశించారు.మున్సిపల్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఆర్‌అండ్‌బీ అధికారులు సమన్వయం చేసుకోవా లన్నారు. పుష్కరాలకు మరో ఏడాదిన్నర సమ యం ఉన్నందున ధర్మపురి పట్టణాన్ని ఆధ్యాత్మి క పట్టణంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధా న్యతనిచ్చి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పిం చేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయా లని సూచించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ఉన్న గ్రామాల్లో పుష్క ర ఘాట్లను ఏర్పాట్లు చేయాల్సిన అవ సరం ఉంటుందని అధికారులకు సూచిం చారు. గోదావరి నది వెంట పురాతన ఆలయా లను గుర్తించి కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లత, బి.రాజగౌడ్, ఆర్డీవో మధుసూదన్ పాల్గొన్నారు.

ఆదివారం, జనవరి 04, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# అమరావతిలో మంత్రులు, జడ్జిల భవనాలపై మంత్రి కీలక ప్రకటన

**అమరావతి, జనవరి 3:** అమరావతి క్యాపిటల్ సిటీలో నిర్మిస్తున్న రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జిల నివాస భవనాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. నివాస భవనాల పనులు ఈ ఏప్రిల్‌లో పూర్తి చేసి హ్యాండ్ ఓవర్ చేయనున్నట్లు తెలిపారు. అమరావతిలో మొత్తం 4,026 భవనాలు, ఫ్లాట్లు నిర్మించబడుతున్నాయని చెప్పారు. వీటిలో 186 బంగ్లాలు ఉండగా, మిగతా 3,850 భవనాలు అపార్ట్‌మెంట్ మోడల్లో నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా రావడం వల్ల కొన్ని పనులు ఆలస్యం అయ్యాయని, అయితే ఇప్పుడు అన్ని నిర్మాణాలను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మంత్రుల బంగ్లాలు చాలా వరకు పూర్తయ్యాయన్నారు. జడ్జీల బంగ్లాల్లో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుద దశకు చేరిందని.. అఖిల భారత సర్వీసు అధికారుల టవర్స్



కూడా తుది దశకు చేరాయని చెప్పారు. 500 నివాస సముదాయాలను మినహా, మిగతా భవనాలు మార్చి ముగింపు వరకు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అన్ని భవనాలు పూర్తైన తర్వాత జీఏడీకి హ్యాండ్ ఓవర్ చేస్తామని.. వారు కేటాయిస్తారని మంత్రి తెలిపారు. అలాగే అమరావతి సీడ్ యాక్సిస్ రోడ్ కోసం భూసేకరణ నోటిఫికేషన్ వచ్చే బుధవారం (జనవరి 7) ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇంకా 4.5 ఎకరాలు భూమి రావాల్సి ఉందని, ఇందులో 2 ఎకరాలు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# చంద్రబాబు దార్శనికత, లోకేశ్ నిబద్ధతతో పెట్టుబడుల్లో ఏపీ అగ్రస్థానంలో

**అమరావతి, జనవరి3 :** పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా నిలవడంపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలిచిందని వ్యాఖ్యానించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన నివేదిక ప్రకారం 25.3 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు హోంమంత్రి అనిత. 2025 ఏప్రిల్ డిసెంబర్ మధ్య రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల వాటా గణాంకాలు రాష్ట్ర పారిశ్రామిక వృద్ధిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో వేధింపులు, కక్ష సాధింపులతో పతనావస్థకు చేరిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి రావడంతో ఏపీ పారిశ్రామిక అభివృద్ధి పరంగా ముందుకు దూసుకెళ్తుందని వెల్లడించారు హోంమంత్రి అనిత.
సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్‌కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని వివరిం చారు. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను తమ ప్రభుత్వం తీసుకు వచ్చిందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అదనంగా ప్రోత్సహకాలు ఇవ్వాలి

**విజయవాడ, జనవరి3:** ప్రకృతి వ్యవసాయం చేసే వారికి అదనంగా రూ.4 వేలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. విజయవాడలో శనివారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై సహజ రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ విధానంతో మంచి దిగుబడి సాధించిన అన్నదాతలను మాధవ్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు మాధవ్. ప్రకృతి వ్యవసాయం చేసే వారి ఇబ్బందులు, కొత్త పద్ధతులు, ఆదర్శవంతమైన సాగుచేసే వారితో నేడు ఈ సదస్సు ఏర్పాటు చేశామని వెల్లడించారు పీవీఎన్ మాధవ్. ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా విజయవంతమైన రైతన్నల అభిప్రాయాలు, అనుభవాలు వివరించారని అన్నారు. ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. జాతీయ, ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఫసల్ భీమా, రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ ఇచ్చేలా భరోసా ఇచ్చారని వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం



చేసే వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని సూచించారు. దేశంలో ముప్పై శాతం మంది ప్రకృతి వ్యవసాయం రావాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ఆర్థిక స్వావలంబన కావాలంటే ప్రకృతి వ్యవసాయ విధానమే మార్గమని చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్. ఇతర దేశాలపై ఆధారపడి యూరియా, పురుగు మందులు కొనే విధానం ఆగిపోవాలని సూచించారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. రైతు బజార్లలో కొన్ని స్టాల్స్‌ను పెడుతున్నారని వివరిం చారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులతో ప్రత్యేక ంగా సంతలు, రైతు బజార్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. కేంద్రం అమలు చేసే పథకాల గురించి అందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని కోరారు. ఈరోజు సదస్సులో చేసిన తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరిస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# విజయవాడలో కొత్తగా రెండు ఎలివేటెడ్ కారిడార్లు

**విజయవాడ :** విజయవాడలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం తెరపైకి వచ్చింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి మచిలీపట్నంలో జాతీయ రహదారులపై జరిగిన సమీక్షలో చర్చించారు. విజయవాడ బస్టాండ్ నుంచి బెంజ్ సర్కిల్ వరకు, అలాగే బెంజ్ సర్కిల్ నుంచి గోశాల వరకు రెండు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించాలని వారు సూచించారు. ఒకవేళ అది సాధ్యం కాకపోతే, ఎన్టీఆర్ సర్కిల్, ఆటోనగర్, కానూరు, తాడిగడప, పోరంకి, పెనమలూరు, గంగూరు, గోశాల వరకు వెహికల్ అండర్ పాస్ (వీయూపీ) నిర్మించాలని కోరారు. ఈ సమీక్షలో జాతీయ రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న భూసేకరణ సమస్యలు, డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) లో ఉన్న అభ్యంతరాలు వంటి పలు అంశాలపై చర్చించారు. జాతీయ రహదారులు 216, 65లతో మచిలీపట్నం పోర్టును అనుసంధానించేందుకు రూ.400 కోట్లు మంజూరు కానున్నాయి. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ రోడ్ల నిర్మాణం వల్ల ట్రాఫిక్ భారం తగ్గి, విమానాశ్రయానికి ప్రయాణం సులభతరం అవుతుంది



అంటున్నారు. ప్రస్తుతం ఉన్న నేషనల్ హైవే 65ను జాతీయ రహదారి 16కి అనుసంధానించడానికి మూడు రూట్లలో కనెక్ట్ చేసే మార్గాలు అవసరం ఉంది. వీటిలో తాడిగడప-ఎనికేపాడు మధ్య 4 కిలోమీటర్లు, పోరంకి-నిడమానూరు మధ్య 6 కిలోమీటర్లు, కంకిపాడు-కేసరపల్లి మధ్య 10 కిలోమీటర్లు ఉన్నాయి. మచిలీపట్నం పోర్టు నుంచి జాతీయ రహదారి 65, నేషనల్ హైవే 216 వరకు నిర్మించే రోడ్డులో పోర్టు నుంచి మాచవరం రైస్‌మిల్ సెంటర్ వరకు 3.7 కిలోమీటర్ల దూరం నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డును నిర్మిస్తారు. మాచవరం రైస్‌మిల్ నుంచి నేషనల్ హైవే-65 దగ్గర అండర్‌పాస్ వరకు రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. మంగినపూడి తీరం నుంచి మచిలీపట్నం వరకు ఉన్న 8 కిలోమీటర్ల రోడ్డును నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించారు. అవసరమైన చోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్వోబీలు) నిర్మాణానికి నిధుల కోసం డీపీఆర్‌లపై ఫోకస్ పెట్టారు. గుడివాడలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో.. ప్రస్తుత ఆర్వోబీ నుంచి 3.2 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారిని ఎన్‌హెచ్-216తో అనుసంధానం చేయాలని ప్లాన్ చేశారు. ఈ రహదారిలో డివైడర్లు, విద్యుదీకరణ, డ్రెయినేజీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పనులకు అవసరమైన నిధుల కోసం కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

# బీజేపీని చూసి ఆర్‌ఎస్‌ఎస్‌ను అర్థం చేసుకోలేరు

**భోపాల్:** యూనిఫాం, శారీరక వ్యాయామాలు ఉన్నప్పటికీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పారామిలటరీ సంస్థ కాదని, బీజేపీని చూసి ఆర్‌ఎస్‌ఎస్‌ను అర్థం చేసుకోవాలనుకుంటే అది పెద్ద పొరపాటని ఆ సంస్థ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. సమాజాన్ని ఏకం చేయడం, భారతదేశం మరోసారి విదేశీ శక్తుల గుప్పిట్లోకి వెళ్లకుండా అవసరమైన లక్షణాలు, సద్గుణాలను నింపడానికి ఆర్‌ఎస్‌ఎస్ పని చేస్తుందని భోపాల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన తెలిపారు.'మేము యూనిఫాం ధరిస్తాం. కవాతులు, కర్రలతో ఎక్సర్‌సైజులు చేస్తాం. ఇది చూసి మమ్మల్ని ఎవరైనా పారామిలటరీ సంస్థ అనుకుంటే పొరపడినట్టే. సంఘ్ ఒక విలక్షణ సంస్థ. సంఘ్‌ను అర్థం చేసుకోవడం కష్టం' అని భగవత్ అన్నారు. జన్‌సంఘ్, దాని నుంచి వచ్చిన బీజేపీకి



ఆర్‌ఎస్‌ఎస్ మాత ృసంస్థనే విస్త ృతాభిప్రాయం ఉందని, అయితే అవి సంఘ్?కు వ్యతిరేకంగా అల్లుకున్న కథనాలేనని అన్నారు. ఇవాళ ప్రజలు సరైన సమాచారం కోసం లోతుగా వెళ్లడం లేదని, మూలాలకు వెళ్లరని, వికీపీడియాకు వెళ్తుంటారని, అయితే అక్కడి సమాచారం అంతా నిజం కాదని పేర్కొన్నారు. ఎవరైతే సంఘ్ గురించి విశ్వసనీయ వనరుల నుంచి సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తారో వారికే సంఘ్ గురించి తెలుస్తుందని అన్నారు. ఇలాంటి అపోహల రీత్యా ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర, మిషన్ గురించి వివరించాల్సిన అవసరం ఏర్పడిందని సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్న భగవత్ తెలిపారు.

# అంతర్వేది రథ శకలాల నిమజ్జన కార్యక్రమం వాయిదా

**అమరావతి, జనవరి 3:** బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి( వారి రథ శకలాల నిమజ్జన కార్యక్రమం వాయిదా పడింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథం దహనమైన సంగతి తెలిసిందే. ఆ రథం స్థానంలో కొత్త రథాన్ని అంతర్వేది దేవస్థానం ఏర్పాటు చేసింది. పాత రథాన్ని ఆగమశాస్త్ర విధానాలు, నిబంధనలకు లోబడి



నిమజ్జనం చేసే కార్యక్రమంపై ఇటీవలే దేవాదాయ శాఖ కార్యాచరణ ప్రకటించింది. ఈ ప్రకారం రేపు(ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు రథ శకలాల నిమజ్జనం చేయాల్సి ఉంది. అయితే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు దేవాదాయ శాఖ ప్రకటించింది. ఆగమశాస్త్ర నిబంధనలు, మూహూర్తాలపై చర్చించిన అనంతరం దేవాదాయ శాఖ ఈ నిర?యం తీసుకుంది. మరింత విస్తృత చర్చల అనంతరం... పూర్తి స్థాయి ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం అభిప్రాయాలు సేకరించి రథ శకలాలను నిమజ్జనం చేయాలని నిర?యించింది. భక్తుల మనోభావాల నేపథ్యంలో నిమజ్జన ప్రక్రియను మరో ముహూర్తంలో అత్యంత శాస్త్రబద్ధంగా నిర్వహించాలని దేవస్థానం, దేవాదాయ శాఖ అధికారులు భావిస్తున్నారు.

# శ్రేయ గ్రూప్ కేసులో దూకుడు పెంచిన ఏపీ సీఐడీ నోటీసులు జారీ




**కర్నూల్ జిల్లా:** ఆంధ్రప్రదేశ్ లో సంచలనం సృష్టించిన శ్రేయా గ్రూప్ ఆర్థిక కుంభకోణం )కేసులో ఏపీ సీఐడీ దర్యాప్తు వేగవంతం చేసింది. అధిక వడ్డీ ఆశ చూపించి 8,128 మందికి పైగా ప్రజలను మోసం చేసి సుమారు రూ.206 కోట్లు దండుకున్న శ్రేయా గ్రూప్స్ సంస్థపై ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. శ్రేయా గ్రూప్ సంస్థతో పాటు ఆ సంస్థ యజమానుల వ్యక్తిగత ఆస్తులను జప్తు చేసేందుకు ఏపీ ప్రభుత్వం సీఐడీ అధికారులకు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలోనే బాధితుల నుంచి వసూలు చేసిన సొమ్ముతో కొనుగోలు చేసిన ఆస్తులను జప్తు చేసుకునే ప్రక్రియ ప్రారంభించింది.శ్రేయా గ్రూప్ సంస్థతో పాటు యజమానుల వ్యక్తిగత ఆస్తులను కూడా జప్తు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీఐడీకి అధికారికంగా అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే బాధితుల నుంచి వసూలు చేసిన సొమ్ముతో కొనుగోలు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ ప్రారంభమైంది. కర్నూల్ జిల్లాలో జూపాడు బంగ్లా మండలంలోని పాలమూరు గ్రామంలో ఉన్న 51.55 ఎకరాల భూమిని అటాచ్ చేయడానికి సీఐడీ అధికారులు తహసీల్దార్ కార్యాలయానికి నోటీసులు పంపినట్లు తెలుస్తుంది. సీఐడీ నోటీసులతో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ కేసులో ప్రధాన నింధితులు పరారీలో ఉండగా వారి కోసం పక్క రాష్ట్రాల్లో కూడా ముమ్మరంగా గాలిస్తున్నామని అధికారులు తెలిపారు

# చిన్నారిపై టీచర్ దాడి తల్లిదండ్రుల ఆందోళన

**కోనసీమ జిల్లా, జనవరి 3:** జిల్లాలోని రామచంద్రపురంలో ఓ ప్రైవేట్ స్కూల్‌లో చోటు చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఎల్‌కేజీ చదువుతున్న నాలుగేళ్ల చిన్నారిని టీచర్ దారుణంగా కొట్టింది. విషయం తెలిసిన వెంటనే తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్‌ను ముట్టడించి ఆందోళనకు దిగారు. చెల్లూరు గ్రామానికి చెందిన ఓ చిన్నారి రామచంద్రపు రంలోని శ్రీ వివేకానంద స్కూల్‌లో



ఎల్‌కేజీ చదువుతోంది. అయితే.. చిన్నారిని స్కూల్ టీచర్ స్కేల్‌తో పాటు, చేతులతో చితకబాది నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ దాడిలో బాలిక తీవ్రంగా గాయపడటంతో తల్లిదండ్రులు ఆమెకు చికిత్స అందజేశారు. ఆపై పాఠశాల ఎదుట ధర్నాకు దిగారు. స్కూల్ యాజమాన్యం, సంబంధిత టీచర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులు, బంధువులు స్కూల్‌ను ముట్టడించి ఆందోళన చేపట్టారు. ఈ సమయంలో అటుగా వెళ్తున్న మంత్రి వాసంశెట్టి పరిస్థితిని గమనించి కారులో నుంచి దిగారు. ఆందోళనకారులతో చర్చలు జరిపిన మంత్రి.. స్కూల్ యాజమాన్యం, టీచర్, తల్లిదండ్రులతో మాట్లాడి వివాదం సద్దుమణిగేలా చేశారు. చిన్నారికి న్యాయం జరిగేలా చర్యలు ఇచ్చినట్లు సమాచారం. ఘటనపై అధికారుల చర్యలు కొనసాగుతున్నాయి.

# రికార్డు స్థాయిలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న భక్తులు



**తిరుమల :** ఇటీవల కాలంలో మున్నెన్నడూ లేని విధంగా శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులు రికార్డుస్థాయిలో స్వామివారిని దర్శించుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనంలో భాగంగా శుక్రవారం నుంచి సాధారణ భక్తులకు దర్శన అవకాశం కల్పించడంతో నిన్న 83,032 మంది భక్తులు దర్శించుకోగా 27,372 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్‌లో నిలబడి దర్శనం చేసుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ. 4.10 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వెల్లడించారు. టోకెన్లు లేని భక్తులకు20 గంటల్లో సర్వదర్శనం అవుతుందని తెలిపారు.

## గూండాగిరితో బెదిరించాలని చూస్తున్నారు



**బెంగళూరు:** బళ్లారి కాంగ్రెస్ ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి గూండాగిరి చేసి బీజేపీ ఎమ్మెల్యేలను భయపెట్టాలని చూస్తున్నారని, దీన్ని బీజేపీ సహించేది లేదని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర అన్నారు. బళ్లారిలో గురువారం రాత్రి జరిగిన సంఘటనపై విజయేంద్ర బళ్లారికి వచ్చి జనార్ధన్‌రెడ్డిని పలకరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే భరత్‌రెడ్డి తండ్రి నారా సూర్యనారాయణరెడ్డి ఇంతక ముందు శ్రీరాములను హత్య చేయించేందుకు కుట్రపన్నాడని ఆరోపించారువాల్మీకి మహర్షి సముదాయం, అలాగే వాల్మికి విగ్రహం ఏర్పాటుకు గతంలో యడియూరప్పగా సీఎంగా ఉన్న కాలంలోనే అభివ ృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ నాయకులు బీజేపీ నాయకులు లైనా జనార్ధన్‌రెడ్డి, శ్రీరాములు, అనంద్‌సింగ్ లాంటి వారిని బయపెట్టి ఇబ్బంది గురి చేయాలని చూస్తున్నారని ఇందుకు బీజేపీ పార్టీ తిప్పకొడుతుందన్నారు. భరత్‌రెడ్డి అప్తుడు సతీష్‌రెడ్డి మనుషులు గాలి జనార్ధన్‌రెడ్డిని హత్య చేయాలని చూశారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో శాంతి భద్రతలు లోపించాయన్నారు.

## కాలు దువ్వి.. కాంగ్రెస్ వారితో రగడకు




**బళ్లారి(బెంగళూరు):** బీజేపీ నాయకుడు గాలి జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలపై కాలు దువ్వి రగడకు దిగారని, మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష‘కు ప్లెక్సీలు వేస్తుంటే బీజేపీ నాయకులు జీరి?ంచుకోలేక ఇలాంటి దుశ్చర్యకు పాల్పడారని మాజీ మంత్రి బి. నాగేంద్రఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బళ్లారిలో నాగేంద్ర, కంప్లి ఎమ్మెల్యే గనేష్, బళ్లారి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ం పై బురద చల్లాలనే బీజేపీ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, నారా భరత్‌రెడ్డి వాల్మీకి విగ్రహ ప్రతిష‘ పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి వాల్మీకులకు గౌరవం తెచ్చేలా చేస్తుంటే బీజేపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారన్నారు. నారా భరత్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డిపై జనార్ధన్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు.కేవలం ఫ్లెక్సీల ఘటనను కావాలనే కాల్పుల దాకా తెచ్చారన్నారు. ఘర్షణలో కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ మరణం బా?ధాకరమన్నారు. బళ్లారిలో ఇంతక మందు బీజేపీ నాయకులు బాంబులు వేసి బీహర్ తరహాలో చేశారన్నారు. ఇంటెలిజెంట్ విచారణలో వాస్తవాలు బయటపడుతాయన్నారు. ప్రజలు శాంతియుతంగా ఉండాలన్నారు.

## పోలింగ్‌కు ముందే 68 సీట్లలో మహాయుతి గెలుపు



**ముంబై:** బ్రిహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ సహా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లకు జనవరి 15న ఎన్నికలు జరగాల్సి ఉండగా బీజేపీ నేత ృత్వంలోని మహాయుతి కూటమి పలు స్థానాల్లో ఏకగ్రీవంగా గెలుపొందింది. ఎన్నికలు లేకుండానే 68 స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజైన శుక్రవారం పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో మహాయుతి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాయుతి భాగస్వాములైన బీజేపీ 44 సీట్లు గెలుచుకోగా, ఏకనాథ్ షిండే సారథ్యంలోని శివసేన 22 సీట్లు గెలుచుకుంది. 2 స్థానాలను అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీ దక్కించుకుంది.కల్యాణ్-డోంబివ్లిలో 15 మంది బీజేపీ అభ్యర్థులు పోటీ లేకుండా గెలుపొందారు. బివాండి, పాన్వెల్, జలగావ్‌లో తలో 6 సీట్లలో బీజేపీ అభ్యర్థులు గెలిచారు. ధులేలో నలుగురు, అహిల్యానగర్‌లో ముగ్గురు అభ్యర్థులు గెలిచారు. పుణె, పింప్రి-చించ్వాడ్‌లలో రెండేసి స్థానాలను ఆ పార్టీ పోటీ లేకుండా దక్కించుకుంది. థానేలో 7, కల్యాణ్-డోంబివ్లిలో చెరో ఆరు స్థానాలను శివసేన గెలుచుకుంది. అహిల్యానగర్‌లో ఎన్‌సీపీ 2 సీట్లను సొంతం చేసుకుంది. మాలేగావ్‌లో స్థానిక ఇస్లామిక్ పార్టీ అభ్యర్థి కూడా పోటీలేకుండా గెలిచాడు.కాగా, పలుచోట్ల ఏకగ్రీవ విజయాలపై అధికార మహాయుతి ప్రభుత్వం ఆనందం వ్యక్తం చేసింది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్, నగర్ పంచాయతీ ఎన్నికల్లోనూ అధికార కూటమి విజయభేరి మోగించింది.

## బాలికపై అత్యాచారం, టెర్రస్ పైనుంచి తోసివేత



**లక్నో:** అద్దె ఇంట్లో నివసిస్తున్న ఇద్దరు వ్యక్తులు బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత ఆమెను టెర్రస్ పైనుంచి కిందకు తోసేశారు. ఆ బాలిక ప్రమాదవశాత్తు కిందపడి మరణించినట్లుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సికంద్రాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అద్దె ఇంట్లో రాజు, వీరు కశ్యప్ అనే ఇద్దరు వ్యక్తులు నివసిస్తున్నారు.జనవరి 2న అదే బిల్డింగ్‌లోని వేరే పోర్షన్‌లో నివసించే ఆరేళ్ల బాలిక టెర్రస్‌పై ఆడుకుంటున్నది. ఇది గమనించిన ఆ వ్యక్తులు ఆ చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత టెర్రస్ పైనుంచి ఆమెను కిందకు తోసేశారు. తీవ్రంగా గాయపడిన ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలికను ఆమె తల్లిండ్రులు గుర్తించారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆ చిన్నారి మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.ఐతే.. ఇద్దరు వ్యక్తులపై పై బాలిక తండ్రి అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారిద్దరూ తన కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేసినట్లు పోలీసులకు తెలిపాడు. దీంతో బాలిక మ ృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితులను అరెస్ట్ చేసేందుకు పోలీస్ బ ృందాలను ఏర్పాటు చేశారు.కాగా, నిర్మాణంలో ఉన్న ఒక బిల్డింగ్‌లో రాజు, వీరు ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఆ ప్రాంతానికి పోలీసుల బ ృందం వెళ్లగా నిందితులు కాల్పులు జరిపారు. ఈ నేపథ్యంలో నిందితుల కాళ్లపై పోలీసులు ఎదురు కాల్పులు జరిపి అదుపులోకి తీసుకున్నారు. వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించిన తర్వాత అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. అనంతరం వారిని విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## చరిత్ర సృష్టించిన సిద్ధరామయ్య- 'సుదీర్ఘకాల సీఎం'గా రికార్డ్



**కరాటక :** కరాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సరికొత్త రికార్డును సొంతం చేసుకున్నారు. సుదీరకాలం పాటు రాష్ట్ర సీఎంగా సేవలు అందించిన నేతగా చరిత్ర స ృష్టించారు. అది కూడా ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకల రోజున (జనవరి 1న) ఈ రికార్డ్‌ను క్రియేట్ చేశారు. ఇంతకుముందు ఈ రికార్డు మాజీ సీఎం దేవరాజ్ ఉర్స్ పేరిట ఉండేది. 2026 జనవరి 2 నాటికి సీఎం హోదాలో 2,791 రోజుల పదవీ కాలాన్ని సిద్ధరామయ్య పూర్తి చేసుకున్నారని పేర్కొంటూ కరా?టక ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మాజీ సీఎం దేవరాజ్ ఉర్స్ 2,789 రోజులు అంటే ఏడు సంవత్సరాల 6 నెలల పాటు సీఎంగా సేవలు అందించారు. అప్పట్లో సామాజిక న్యాయ పోరాటానికి మరో బంపర్ రికార్డ్‌సిద్దం ారామయ్య తొలిసారిగా 2013 మే 13న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ లెక్కన సుదీరె కాలం రాష్ట్ర సీఎంగా వ్యవహరించిన రికార్డు 2026 జనవరి 4న ఆయన సొంతం అవుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే ప్రమాణ స్వీకారం తేదీకి బదులు, నియామకం తేదీనే ప్రభుత్వ పదవీ కాలం కోసం లెక్కిస్తారని, ఈ లెక్కన 2026 జనవరి 1నే రికార్డు సిద్దరామయ్య సొంతమైందని కరాటక అసెంబ్లీ సెక్రెటేరియట్ వర్గాలు తెలిపాయి. కానీ 1972 మార్చి 23 నుంచి 1980 జనవరి 7 వరకు నిరాటంకంగా సీఎంగా వ్యవహరించిన రికార్డు మాత్రం ఇంకా దేవరాజ్ ఉర్స్ పేరిటే ఉండటం విశేషం. సిద్ధరామయ్య 2013 నుంచి 2018 వరకు సీఎంగా కొనసాగారు.

## అవినీతి ఆరోపణలు గుజరాత్ ఐఏఎస్ అధికారి అరెస్ట్



**అహ్మదాబాద్ :** అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గుజరాత్ ఐఏఎస్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ పటేల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. ఆయనకు అహ్మదాబాద్ లోని పీఎమ్ఎల్ఏ కోర్టు జనవరి 7 వరకూ ఈడీ రిమాండ్‌ను విధించింది.భూఅనుమతుల జారీకి లంచాలు తీసుకోవడం, నగదు అక్రమ రవాణా ఆరోపణలతో రాజేంద్రకుమార్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చే అనుమతులు ఇచ్చేందుకు రాజేంద్రకుమార్ లంచాలు తీసుకున్నారని ఆరోపించింది. లంచాల్లో 50 శాతం ఐఏఎస్ అధికారికి, మిగతా 50 శాతం ఇతర అధికారులకు వెళ్లేదని పేర్కొంది. రాజేంద్రకుమార్ తరపున ఆయన పీఏ స్వయంగా లంచాలను తీసుకునే వారని నిందితుల్లో ఒకరు చెప్పారని కూడా ఈడీ కోర్టు ద ృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో పూర్తి వివరాలు తెలుసుకునేందుకు 10 రోజుల పాటు రాజేంద్రకుమార్ కస్టడీని తమకు అప్పగించాలని కోరింది. భూఅనుమతులకు సంబంధించి ఇప్పటివరకూ సుమారు 800 అప్లికేషన్లను గుర్తించామని, వీటి కోసం ఐఏఎస్ అధికారి సుమారు రూ.10 కోట్ల మేర లంచం తీసుకున్నట్టు ఆరోపించింది. అయితే, కోర్టు జనవరి 7 వరకూ మాత్రమే ఈడీ రిమాండ్‌కు అనుమతించింది.2015 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్ రాజేంద్రకుమార్.. సురేంద్రనగర్ కలెక్టర్‌గా పనిచేశారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఇటీవలే బదిలీ వేటు పడింది. ఇక ఈ కేసుకు సంబంధించి ఈడీ గతేడాది డిసెంబర్ 23న డిప్యూటీ కలెక్టర్ చంద్రసిన్హ్ భూపత్‌సింగ్ మోరీని కూడా అరెస్టు చేసింది. ఆయన ఇంటి నుంచి రూ.67.5 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. అది లంచంగా తీసుకున్న డబ్బేనని నిందితుడు అంగీకరించాడని తెలిపింది. కొంత మొత్తాన్ని తాను స్వయంగా, మరికొంత మొత్తాన్ని ఇతరుల ద్వారా సేకరించినట్టు మోరీ అంగీకరించాడని తెలిపింది. ఈ క్రమంలో ఈడీ ఫిర్యాదు మేరకు గుజరాత్ ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ క్రమంలోనే రాజేంద్రకుమార్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది.

## మహా పురఎన్నికల్లో 'మహాయుతి'కి అప్పుడే 68 సీట్లు- పోలింగ్‌కు ఇంకా 12 రోజుల టైమ్



**మహారాష్ట్ర :** మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో పలు స్థానాల్లో పోటీ లేకుండానే అధికార ప్రభుత్వం విజయం సాధించింది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి అభ్యర్థులు 68 స్థానాల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే నామినేషన్ల ఉపసంహరణలో ప్రత్యర్థి పార్టీకి చెందిన పలువురు అభ్యర్థులు పార్టీ నుంచి వైదొలిగారు. ఈ క్రమంలో పోటీ లేకుండానే అధికార ప్రభుత్వానికి అనేక చోట్ల విజయం వరించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి 44, ఏక్‌నాథ్ శిందే నేత ృత్వంలోని శివసేన పార్టీకి 22, అజిత్ పవార్ నేత ృత్వంలోని ఎన్?సీపీ కేవలం రెండు స్థానాలను దక్కించుకున్నాయి. ఈ విజయం పట్ల అధికార ప్రభుత్వ కూటమి ఆనందం వ్యక్తం చేసింది.అభ్యర్థులను అధికార పార్టీ బెదిరిస్తోంది: విపక్షాల ఆరోపణలుఇదిలా ఉండగా అధికార పార్టీ డబ్బు ఆశ చూపి, ప్రత్యర్థులను బెదిరించి పోటీ నుంచి వైదొలిగేలా చేసిందని విపక్ష పార్టీలు ఆరోపించాయి. శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ ఎక్స్?లో స్పందించారు. అభ్యర్థులు అర్ధరాత్రి ఆలస్యంగా వచ్చినా నామినేషన్ల ఉపసంహరణను అంగీకరించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఈ నామినేషన్ల ఉపసంహరణలు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల గడువులోగా అందినట్లుగా పరిగణించాలని ఆదేశించారని ఆయన ఆరోపించారు. బంగ్లాదేశ్, నేపాల్ లాగా ఏదో ఒకరోజు ప్రజా తిరుగుబాటు జరుగుతుందని పేర్కొన్నారు. శివసేన పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే కూడా స్పందించారు. ఈడీ వంటి కేంద్ర సంస్థలను అడ్డుగా పెట్టుకొని ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరిస్తున్నా రని, డబ్బు ఆశ చూపి ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కారని ఆరోపించారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంతమైంది!మరోవైపు ఎంఎన్ఎస్ నాయకుడు అవినాష్ జాదవ్ స్పందించారు. "ఓటింగ్ జరగకముందే గెలవాలనుకుంటే ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తారు? అధికార పార్టీలు రెండూ వాటిని తమలో తాము పంచుకోవాలి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంతమైంది. వారు ప్రతిపక్షాల బలహీన అభ్యర్థులను ఎంచుకుని తమ పనిని పూర్తి చేసుకున్నారు" అని విమర్శించారు. ఇలాంటి ఏకగ్రీవ విజయాలను నిర్ధరించుకోవడానికి అధికార పార్టీలు ప్రతిపక్ష అభ్యర్థులపై ఒత్తిడి తెస్తున్నాయని శివసేన (యూబీటీ) నాయకుడు అరవింద్ సావంత్ ఆరోపించారు.ఇదిలా ఉండగా, 131 మంది సభ్యులున్న ఠాణె మున్సిపల్ కార్పొరేషన్‌కు తమ ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని శివసేన శుక్రవారం పేర్కొంది. ఠాణె జిల్లాలో భివండి-నిజాంపుర్ మున్సిపల్ కార్పొరేషన్ (బీఎన్ఎంసీ) ఎన్నికల కోసం నామినేషన్ పత్రాల పరిశీలన తర్వాత ఆరుగురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆ పార్టీ శుక్రవారం పేర్కొంది. ఠాణె జిల్లాలోని కల్యాణ్ డోంబివలి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం నామినేషన్ పత్రాల పరిశీలన తర్వాత ముగ్గురు శివసేన అభ్యర్థులు, ఒక బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఓ అధికారి గురువారం తెలిపారు. పుణెలోని 35వ వార్డుకు చెందిన బీజేపీ అభ్యర్థులు మంజుషా నాగ్‌పురే, శ్రీకాంత్ జగ్‌తాప్ ప్రత్యర్థులు నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఇద్దరూ 2017, 2022 మధ్య కూడా ఆ వార్డు నుంచే ఎన్నికయ్యారు.

## డబుల్ ఇంజిన్ సర్కారుతోనే కేరళ అభివృద్ధి సాధ్యం



**కేరళ :** కేరళ అభివృద్ధి చెందాలంటే, బీజేపీ సారథ్యంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడాల్సి ఉంటుందని కేంద్రమంత్రి, త్రిసూర్ ఎంపీ సురేశ్ గోపి అన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలతో బీజేపీ పాలిత రాష్ట్రాలు పొందుతున్న ప్రయోజనాల గురించి ఒకసారి తెలుసుకోవాలని కేరళ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. కేరళలోని కొల్లాంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. అయితే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం లేకపోయినా తమిళనాడు రాష్ట్రం అభివ ృద్ధిలో దూసుకుపోతోందని సురేశ్ గోపి కొనియాడారు. కేంద్రంలో ప్రత్యర్థి పార్టీలు అధికారంలో ఉన్నా, రాష్ట్ర ప్రజలకు అవసరమైనవన్నీ తమిళనాడు సర్కారు సాధించుకుంటోందని ఆయన వ్యాఖ్యానించారు. కొల్లాం లోక్‌సభ ఎంపీ, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ నేత ఎన్‌కే ప్రేమ చంద్రన్‌తో కలిసి కొల్లాం రైల్వే జంక్షన్‌ను కేంద్రమంత్రి సందర్శించారు. రైల్వే జంక్షన్‌లోని ప్రాచీన భవనాలను వారసత్వ కట్టడాలుగా పరిరక్షించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాల గురించి అధికారులను అడిగి సురేశ్ గోపి తెలుసుకున్నారు.ఫోరెన్సిక్ లేబొరేటరీకి కేరళ సర్కారు స్థలమివ్వ లేదు"కేరళ అభివ ృద్ధి కోసం బీజేపీ తప్పకుండా బలోపేతం కావాలి. అది సొంతంగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి లేదా రాష్ట్రంలో ప్రభావశీల రాజకీయ శక్తిగా ఎదగాలి. అలా జరిగితేనే రాష్ట్ర వికాసం సాధ్యమవుతుంది. మచ్చుకు చూస్తే, కేంద్ర ఫోరెన్సిక్ లేబొరేటరీని తొలుత నేను ప్రాతినిధ్యం వహిస్తున్న త్రిసూర్‌కు కేటాయించాలని ప్రతిపాదించారు. త్రిసూర్‌లో ఈ లేబొరేటరీ ఏర్పాటుకు 25 ఎకరాల స్థలాన్ని కేటాయించమని రాష్ట్ర సర్కారును కేంద్ర ప్రభుత్వం కోరింది. కానీ రాష్ట్ర సర్కారు త్రిసూర్‌లో సరిపడా స్థలం లేదని కేంద్రానికి చెప్పింది. ఎందుకంటే త్రిసూర్‌లో నేను బీజేపీ ఎంపీగా ఉన్నాను. అందుకే ప్రతిపాదిత ఫోరెన్సిక్ లేబొరేటరీ త్రిసూర్ నుంచి తిరువనంతపురానికి తరలిపోయింది. రాష్ట్ర సర్కారు ఇలా వ్యవహరిస్తే, కేరళకు మరిన్ని అభివ ృద్ధి ప్రాజెక్టులు ఎలా వస్తాయి రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, అభివ ృద్ధి కోసం కలిసి పనిచేయాలి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలూ అభివృద్ధి చెందాలి. ఏ ఒక్క నగరానికో అభివ ృద్ధి పరిమితం కాకూడదు. ఇప్పటికే త్రిసూర్ జిల్లా చాలా అభివృద్ధి ప్రాజెక్టులను కోల్పోయింది. ఈవిషయాలన్నీ మా జిల్లా ప్రజలకు తెలియాలి" అని కేంద్రమంత్రి సురే శ్ గోపి వ్యాఖ్యానించారు.అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజ యాలు పునరావ ృతం కావాలి" తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయాలు 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావ ృతం కావాలి. జనవరి 5న దిల్లీకి వెళ్తున్నాను. త్వరలోనే నేను రైల్వే మంత్రి అశ్వినీ వైష?వ్‌ను కలుస్తా. కొల్లాం రైల్వే స్టేషన్‌లోని ప్రాచీన భవనాలను వారసత్వ కట్టడాలుగా పరిగణించాలని కోరుతాను. వాటిని పర్యాటక ప్రదేశాలుగా అభివ ృద్ధి చేయొచ్చు. ఈ రైల్వే స్టేషన్‌లో బ్రిటీష్ కాలంలో నిర్మించిన కొన్ని కట్టడాలను ఇప్పటికే కూల్చేశారు. వాటిని కూడా పరిరక్షించి ఉండాల్సింది" అని కేంద్రమంత్రి సురేశ్ గోపి పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో వేర్వేరు ఎన్‌కౌంటర్‌లు- 14మంది మావోయిస్టులు హతం



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్ లో శనివారం భద్రతా బలగాలు జరిపిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 14 మంది నక్సలైట్లు మరణించారు. సుక్మా జిల్లాలో 12 మందికి పైగా మావోయిస్టులు హతమవగా, బీజాపూర్ జిల్లాలో ఇద్దరిని పోలీసులు మట్టుబెట్టారు. ఈ ఎదురు కాల్పుల్లో కుంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు మ ృతి చెందినట్లు తెలుస్తోంది.సుక్మా జిల్లాలో ఎన్‌కౌంటర్‌సుక్మా జిల్లాలో మావోయిస్టు కేడర్ల ఉనికి గురించి అందిన సమాచారం ఆధారంగా ఛత్తీస్‌గఢ్?లోని డీఆర్?జీ బ ృందం ఆపరేషన్ నిర్వహించాయి. జిల్లా దక్షిణ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో ఉదయం 5 గంటల ప్రాంతంలో ఈ కాల్పుల ఘటన జరిగిందని ఓ సీనియర్ పోలీసు అధికారి పేర్కొన్నారు. ఘటనా స్థలి నుంచి పలువురి నక్సలైట్ల మ ృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని తెలిపారు.బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్‌మరోవైపు, బస్తర్ డివిజన్‌లోని నక్సల్ ప్రభావిత బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలు, మావోయిస్టుల ఏరివేత ఇంకా? కొనసాగుతోంది. ఇప్పటివరకు ఇద్దరు మావోయిస్టులు మ ృతి చెందారని, వారి మ ృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో బస్తర్? ఐజీ సుందర్?రాజ్ ఎన్?కౌంటర్?కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారం ఆధారంగా ఆపరేషన్ నిర్వహించామన్నారు. ఆపరేషన్ పూర్తైన తర్వాత ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.గతేడాది జనవరి నుంచి డిసెంబర్ మధ్య బస్తర్ డివిజన్‌లోని వివిధ జిల్లాల జరిగిన ఎన్?కౌంటర్లలో దాదాపు 256 మంది మావోలు మ ృతి చెందినట్లు తెలుస్తోంది. దాదాపు 665 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఏకే 47, ఎల్ఎంజీ, ఐఎన్ఎస్ఏఎస్, ఎస్ఎల్ఆర్ వంటి ఆటోమెటిక్ ఆయుధాలు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా 303 భర్మార్లు, బీజీఎల్ లాంచర్లు, సింగిల్ షాట్ రైఫిల్స్, కార్బైన్‌లతో స్వాధీనం చేసుకోగా, మరికొన్నింటిని అడవి ప్రాంతం నుంచి పునరావాసం పొందిన మావోయిస్టుల నుంచి తీసుకున్నారు.అంతకుముందు, బస్తర్ ప్రాంతంలో మావోయిజం చివరి దశలో ఉందని సుక్మా జిల్లా ఐజీ అన్నారు. మావోయిస్టు కేడర్ హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప వారికి వేరే మార్గం లేదని తెలిపారు. నిరీ?త సమయంలోపు బస్తర్?లో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఆదివారం,
జనవరి 04, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# పులులతోనే అడవులకు మనుగడ !



పర్యావరణానికి పులలకు అవినాభావ సంబంధం ఉంది. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతిని విధ్వంసం చేస్తున్న ప్రజలు అడవులను, కొండలను ధ్వంసం చేయడంతో అక్కడక్కడా ఉన్న పులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి అంటూ పరుగెడుతున్నాయి. అడవులు చక్కగా ఉన్నంత కాలం అవి అక్కడే మనగుడ సాగించాయి. ఒక్క పులులే కాదు. సమస్య జంతుజాలంనకు అడవులే ఆవాసం. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరు కోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుషలను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. మనుషులపై పడి కరుస్తున్నాయి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారాం పెరిగింది. అటవీ అధికారుల లెక్కల ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడోబాలో పులుల సంతతి పెరిగిపోవడం.. అంతర్గత సంఘర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగుపెడుతున్నాయని, అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. పులుల సంచారం పెరగడంతో వీటు అప్రమత్తం అయ్యారు. స్థానికులు, వేటగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉండడంతో ప్రత్యేక బృందాల ద్వారా గస్తీ కాస్తున్నారు. సోమశిల పరిధిలో ఓ పులి సంచారంతో యంగంపల్లితండా దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ వైపు నుంచి కృష్ణా నదిని ఈదుకుంటూ వచ్చిన ఓ పెద్దపులి తమ ప్రాంతంలో సంచరిస్తోందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తుల సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టగా.. వ్యవసాయ పొలాల్లో పులి పాదముద్రలు కనిపించాయి. ఇకపోతే ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రకాశం జిల్లాలో ఓ పులి మృత్యువాత పడింది. సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ఒకటో రెండో పులులను కాపాడేందుకే అష్టకష్టాలు పడ్డ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్‌లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలికలను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి పులులు తెలంగాణ వైపు క్యూ కడుతున్నాయి. అక్కడి టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ ప్రాణహిత నది దాటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ సీజన్‌లో తాడోబా నుంచి సుమారు 3-4 పులులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని, దీంతో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ ప్రాంతాలు ఇప్పుడు 'టైగర్ జోన్'గా మారిపోయిందని చెప్తున్నారు. కాగా ఈ పులుల్లో కొన్ని వెనక్కి వెళ్లిపోతుండగా, మరికొన్ని తిర్యాణి, పెంచికల్‌పేట రేంజ్‌లలో ఆవాసం కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి వస్తున్న పులులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ నుంచి మొదలైన ఓ టైగర్ జర్నీ మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల మీదుగా సాగి సిద్దిపేట జిల్లాలోకి చేరింది. తొగుట, మిరుదొడ్డి, కొండాపూర్ మండలాల్లో పులి పాదముద్రలు కనిపించాయని, సిద్దిపేట పట్టణానికి దగ్గరగా కూడా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సిద్దిపేట జిల్లాలో పులి కనిపించడం ఇదే తొలిసారి. కొత్త ఆవాసం కోసమో.. తోడు కోసమో ఈ పులి దాదాపు 300 కిలోమీటర్లకుపైగా నడిచి ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. ఈ పులి రాష్ట్రంలోని 14 జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలోనూ పులి సంచారం కలవరపెడుతోంది. ఇటీవల భూపాలపల్లి అడవి నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టు స్థానికులు చెబుతున్నారు. ములుగు,అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో పులి పాదముద్రలను గుర్తించారు.

## బంగ్లాలో ఆగని దాడులు



### వరుస దాడుల్లో హిందువుల హతం

### తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి

**ఢాకా,జనవరి3:** బంగ్లాదేశ్‌లో మరో హిందువు బలయ్యుడు..వరుస దాడులతో హిందువులు భయాందోళనలకు గురవుతు న్నారు. బంగ్లాదేశ్ లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్(50) అనే వ్యాపారిపై కొందరు దుండగులు దాడి చేసి.. నిప్పంటించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునే ందుకు నాడు చెరువులో దూకిన ఆయన.. తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరగ్గా.. ఆయన తాజాగా మరణించాడు.

## ఎన్నికలకు ముందే మహాయతి దూకుడు



### • పురపోరులో 68 స్థానాలు చిక్కించుకున్న కూటమి

**ముంబై,జనవరి3:** మహారాష్ట్ర పురపోరులో.. అధికార ప్రభుత్వం విజయకేతనం ఎగురవేసింది. పోలింగ్‌కు ముందే భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి పలు స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికలు లేకుండానే 68 స్థానాల్లో ఈ కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. ఈ క్రమంలో ప్రత్యర్థి పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ నుంచి వైదొలిగారు. దీంతో పలు స్థానాల్లో పోటీ లేకుండానే విజయం లభించింది. ఇందులో భాజపా 44, ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన పార్టీకి 22, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ రెండు స్థానాలు గెలుచుకున్నాయి. ఈ ఏకగ్రీవ విజయాలపై అధికార ప్రభుత్వం ఆనందం వ్యక్తంచేసింది. ఈ విజయాలపై శివసేన పార్టీ (ఉద్ధవ్ ఠాక్రే) స్పందిస్తూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి కేంద్ర సంస్థలను అడ్డుగా పెట్టుకొని ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరించడం, లంచం ఇవ్వడంతో ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కారని ఆరోపించింది. ఇక, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న ఎన్నికలు జరగనున్నాయి.

## పులుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

### వేటగాళ్లు ఉచ్చు బిగించకుండా చర్యలు

### అటవీ అధికారుల హెచ్చరికలు బేఖాతరు



**ఆదిలాబాద్,జనవరి3:** ప్రకృతిని పరిరక్షించుకునే క్రమంలో పులులను కూడా కాపాడుకోవాల్సి ఉంది. ఈ జాతని మనుగడ సాగించేలా పరిస్థితులు కల్పించాలి. పులులను ఉచ్చులో పడేసి చంపడం, కరెంట్ తీగల పెట్టడం లాంటి చర్యలు తీవ్రంగా పరిగణించాలి. 2016లో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పిన్నారం అడవుల్లో వేటగాళ్ల ఉచ్చుకు మగపులి బలైంది. 2018లో తిప్పేశ్వర్ నుంచి ఆదిలాబాద్, కవ్వాల్ మీదుగా జైపూర్ మండలం శివ్వారం ఫారెస్ట్‌లోకి ప్రవేశించిన టైగర్‌ను కరెంట్‌షాక్‌తో చంపిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. 2014 జనవరిలో కాగజ్‌నగర్ ఫారెస్ట్ రేంజ్‌లోని దరిగాం సమీపంలో కే4, కే15 అనే రెండు పులులు స్థానికుల విషప్రయోగానికి బలయ్యాయి. ఈ ఏడాది కాగజ్‌నగర్ డివిజన్ పెంచికల్‌పేట రేంజ్‌లోని నల్లకుంట అటవీ ప్రాంతంలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఓ పులి చనిపోయింది. అనంతరం దాని చర్మం, గోళ్లు, పండ్లను ఎత్తుకెళ్లారు. దీంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.ఇటీవల రీంనగర్ రూరల్ మండలం బహదూర్‌ఖాన్‌పేట, చామన్‌పేట శివారులో పులి సంచారం కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు పొలం వద్దకు వెళ్లగా.. ఒడ్డుపై జంతువు అడుగులు కనిపించాయి. అటవీశాఖ అధికారులు పొలం వద్దకు చేరుకొని అడుగుల గుర్తులు పులివేనని నిర్ధారించారు.బహదూర్‌ఖాన్‌పేటలోని ఓ మామిడితోటలో సైతం పులి అడుగులను గుర్తించారు. పులి సంచారంతో చామన్‌పల్లి, వెదురుగట్ట, చర్లబూత్కుర్, కొండాపూర్, ఐతరాజుపల్లి గ్రామాల ప్రజలు రాత్రి వేళ బయట తిరగొద్దని ఫారెస్ట్ ఆఫీసర్లు హెచ్చరించారు. ములుగు జిల్లా ప్రజలను పెద్ద పులులు కలవరపెడుతున్నాయి. రెండు రోజుల కింద మగ పులి, తాజాగా ఆడ పులి సంచారంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అబ్బాపూర్ శివారు పంట పొలాల్లో పులి పాదముద్రలు గుర్తించినట్లు ఆఫీసర్లు తెలిపారు. మగపులి పందికుంట రేంజ్‌నుంతి సర్వీపూర్ మీదుగా వైల్డ్ లైఫ్ అటవీ ప్రాంతంలోకి వెళ్లిందని, సోమవారం వచ్చింది ఆడ పులి అని రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ తెలిపారు. పులుల సంచారంతో ములుగు, జాకారం, అబ్బాపూర్, పందికుంట గ్రామాల ప్రజలు, రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఇట్స్ అఫీషియల్ ఆ ప్లేయర్‌ను వదిలేయండి




బీసీసీఐ ఓ కీలక నిర?యం తీసుకుంది. ఐపీఎల్ 2026 నుంచి బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తొలగించాలని కేకేఆర్‌కు ఆదేశాలు ఇచ్చింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఈ నిర?యం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 కోసం ఇటీవల జరిగిన వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్(కేకేఆర్) ముస్తాఫిజుర్‌ను రూ. 9.20 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, బీసీసీఐ కేకేఆర్‌కు ఆదేశాలు జారీ చేస్తూ, ముస్తాఫిజుర్‌ను టీమ్ నుంచి విడుదల చేయాలని, కావాలంటే అతని స్థానంలో మరొక ఆటగాడిని జట్టులోకి తీసుకోవచ్చునని తెలిపింది.బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న వరుస దాడులు, ముఖ్యంగా రెండు నుంచి మూడు వారాల వ్యవధిలో నలుగురు హిందువులను కిరాతకంగా, బహిరంగంగా హత్య చేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ ఘటనలపై యూనిస్ సర్కార్ బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో, బంగ్లాదేశ్ క్రికెటర్‌ను ఐపీఎల్‌లో ఆడించడంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రధానంగా, హిందూ సంఘాలు కేకేఆర్ యజమాని షారుక్ ఖాన్‌ను లక్ష్యంగా చేసుకుని, బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతుంటే, ఆ దేశ క్రికెటర్‌ను ఐపీఎల్‌లో ఓబీసీసీఐపైనా విమర్శలు వచ్చాయి. పాకిస్తాన్‌తో దౌత్యపరమైన సమస్యల కారణంగా ఆ దేశ క్రికెటర్లను ఐపీఎల్‌లో ఆడించడం లేదు. అలాంటప్పుడు బంగ్లాదేశ్ ప్లేయర్‌లను ఎలా అనుమతిస్తారనే ప్రశ్నలు తలెత్తాయి. ముస్తాఫిజుర్‌ను టీమ్ నుంచి తొలగించాలనే డిమాండ్ తీవ్రతరం కావడంతో, బీసీసీఐ అలెర్ట్ అయింది. విమర్శలను పరిగణనలోకి తీసుకుని, ముస్తాఫిజుర్‌ను విడుదల చేయాలని కేకేఆర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని కేకేఆర్ కూడా కన్‌ఫర్మ్ చేసింది. దీంతో ముస్తాఫిజుర్ ఐపీఎల్ 2026లో ఆడడం లేదు. అతని స్థానంలో మరొక ఆటగాడిని రీప్లేస్ చేసుకునే అవకాశం కేకేఆర్‌కు ఇచ్చింది. ఈ నిర?యం బంగ్లాదేశ్‌లోని పరిస్థితుల ప్రభావం క్రికెట్ రంగంపై ఎలా పడుతుందో స్పష్టం చేస్తుంది.

# 2026లో కోహ్లీ ముందు మూడు రికార్డులు





2025వ సంవత్సరం విరాట్ కోహ్లీకి అదుతేమైన సీజన్ అని చెప్పొచ్చు. 17 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ట్రోఫీ, ఏడాది చివర్లో దక్షిణాఫ్రికాపై రెండు సెంచరీలు, ఆస్ట్రేలియాతో చివరి వన్డేతో కంబ్యాక్.. ఇలా కోహ్లీ ప్రతీ దానిలోనూ అదుతేంగా రాణించాడు. ఇక 2026లో కూడా విరాట్ కోహ్లీ మూడు కీలక మైలురాళ్లు చేధించే అవకాశం ఉంది. మొదటిది.. ఐపీఎల్ చరిత్రలో 9 వేల పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ రికార్డుల్లోకి ఎక్కనున్నాడు. అందుకే కేవలం 339 పరుగులు మాత్రమే చేయాల్సి ఉంది. ప్రస్తుతం కోహ్లీ 259 ఇన్నింగ్స్‌లలో 8661 పరుగులు చేశాడు. అలాగే గత మూడు ఐపీఎల్ సీజన్లలోనూ 600 పరుగుల కంటే ఎక్కువే చేశాడు కోహ్లీ.రెండోది.. వన్డే క్రికెట్‌లో 15 వేల పరుగులు పూర్తి చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు స ృష్టించవచ్చు. సచిన్ 452 ఇన్నింగ్స్‌లలో 18426 పరుగులు చేశాడు. ప్రస్తుతం కోహ్లీ 296 ఇన్నింగ్స్‌లలో 14557 పరుగులతో రెండవ అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. 15 వేల పరుగుల మైలురాయిని చేరుకోవాలంటే మరో 443 పరుగులు అవసరం. మూడోది.. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకునే ఛాన్స్. 2026లోనే కోహ్లీ దీనిని సాధించవచ్చు. ప్రస్తుతం అతడు 623 ఇన్నింగ్స్‌లలో 27975 పరుగులు చేశాడు. కోహ్లీ కంటే ముందు కుమార సంగక్కర 28016 పరుగులతో ఉన్నాడు. ఈ రికార్డును అధిగమించడానికి కోహ్లీకి కేవలం 42 పరుగులు మాత్రమే అవసరం. న్యూజిలాండ్‌తో జరిగే 2026 తొలి మ్యాచ్‌లోనే ఘనత సాధించే అవకాశం ఉంది.

# ప్లేస్ కోసం కుస్తీ- ఇషాన్, పంత్, జురెల్‌లో ఛాన్స్ ఎవరికి దక్కేనో




న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కు భారత జట్టు ఎంపిక ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. జట్టులో వికెట్ కీపర్ స్థానం కోసం ముగ్గురు స్టార్ ప్లేయర్స్ మధ్య గట్టి పోటీ నెలకొంది. సీనియర్ ప్లేయర్ రిషబ్ పంత్, యంగ్ డైనమైట్ ఇషాన్ కిషన్, యువ సంచలనం ధ్రువ్ జురెల్, ఈ ముగ్గురూ రేసులో ఉన్నారు. అయితే ఇది కేవలం వికెట్ కీపర్ సమస్య కాదు, జట్టులో ఎవరి రోల్ ఏంటి అనే దానిపైనే సెలెక్షన్ ఆధారపడి ఉంటుంది. ఓపెనర్ కు బ్యాకప్ కావాలా? లేక మిడిల్ ఆర్డర్ లో ఫినిషర్ కావాలా? అనే క్లారిటీ సెలెక్టర్లకు ఉండాలి. ప్రస్తుతం ఈ ముగ్గురి ఫామ్ ను బట్టి చూస్తే, తుది జట్టులో ఎవరికి చోటు దక్కే అవకాశం ఉందో ఓ లుక్కేద్దాంజురెల్ జోరు మామూలుగా లేదుయువ కెరటం ధ్రువ్ జురెల్ దేశవాళీ క్రికెట్‌లో దుమ్మురేపుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఉత్తర ప్రదేశ్ తరఫున ఆడుతున్న జురెల్, తన బ్యాటింగ్ విశ్వరూపాన్ని చూపిస్తున్నాడు. ఆడిన మొదటి మూడు ఇన్నింగ్స్ ల్లోనే ఏకంగా 307 పరుగులు చేసి సెలెక్టర్ల ద ృష్టిని ఆకర్షించాడు. బంతిని ఫుట్ బాల్ లా చూస్తూ.. క్రీజులో నిలదొక్కుకోవడం, అవసరమైనప్పుడు గేర్ మార్చి హిట్టింగ్ చేయడం జురెల్ లో కనిపిస్తున్న స్పెషాలిటీ. అయితే వన్డే జట్టులోకి నేరుగా ఎంపికవడానికి ఇది సరిపోతుందా అనేది ప్రశ్న. లిస్ట్ %ూ% క్రికెట్ లో అతనికి ఇంకా పెద్దగా అనుభవం లేదు. భవిష్యత్తు కోసం జురెల్ ను సిద్ధం చేయవచ్చు కానీ, ప్రస్తుతానికి ప్రధాన కీపర్ గా అతను ఇంకా నిరూపించుకోవాల్సింది ఉంది.పంత్ రికార్డు బాగున్నా ఫామ్ ఏది?రిషబ్ పంత్ అంటేనే మ్యాచ్ విన్నర్ అనే పేరుంది. 31 వన్డేల్లో 33.50 సగటుతో 871 పరుగులు చేసిన మంచి ట్రాక్ రికార్డ్ అతని సొంతం. టాలెంట్ పరంగా చూస్తే పంత్?కు ఎవరూ సాటిరారు. కానీ ప్రస్తుత ఫామ్ మాత్రం అతనికి మైనస్?గా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో గుజరాత్?పై చేసిన 70 పరుగులు మినహా మిగతా రెండు ఇన్నింగ్స్ ల్లో పంత్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఒకవైపు పోటీదారులు సెంచరీలతో చెలరేగుతుంటే, పంత్ మాత్రం నిలకడ లేమితో సతమతమవుతున్నాడు. కేవలం గత రికార్డులను చూసి ఎంపిక చేయడం కంటే, ఇప్పుడు ఎవరు టచ్?లో ఉన్నారనేది ముఖ్యం కాబట్టి పంత్ ఈ రేసులో కాస్త వెనుకబడే అవకాశం ఉంది.ఇషాన్ కిషన్ ఊచకోతప్రస్తుతం ఉన్న ఆప్షన్లలో ఇషాన్ కిషన్ క్లియర్ ఫేవరెట్?గా కనిపిస్తున్నాడు. ఇప్పటికే 27 వన్డేల్లో 42.40 సగటుతో ఏకంగా 933 పరుగులు చేసిన అనుభవం ఇషాన్ సొంతం. ఇందులో ఒక అదుతేమైన డబుల్ సెంచరీ కూడా ఉంది. ఇక రీసెంట్ ఫామ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. విజయ్ హజారే ట్రోఫీలో కరా?టకపై ఆరో నంబర్?లో బ్యాటింగ్?కు వచ్చి కేవలం 39 బంతుల్లోనే 125 పరుగులు బాది రికార్డు సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ టాప్ రన్ స్కోరర్?గా నిలిచాడు. ఇషాన్ ప్రస్తుతం బౌలర్లను ఒక ఆట ఆడుకుంటున్నాడులెఫ్ట్ హ్యాండర్ అడ్వాంటేజ్ భారత జట్టుకు మిడిల్ ఆర్డర్?లో ఒక లెఫ్ట్ హ్యాండర్ అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో కూడా ఇషాన్ కిషన్?కే ఎక్కువ మార్కులు పడుతున్నాయి. రిషబ్ పంత్ కూడా లెఫ్ట్ హ్యాండరే అయినప్పటికీ, ఇషాన్ కిషన్ గేమ్ టెంపోను మార్చే విధానం అదుతేం. అతను వార్మ్ అప్ అవ్వడానికి ఎక్కువ బంతులు తీసుకోడు, వచ్చిన వెంటనే అటాక్ మొదలుపెడతాడు. అంతేకాకుండా 6వ స్థానంలో బ్యాటింగ్ చేసి సక్సెస్ అవ్వడం ద్వారా, జట్టుకు అవసరమైన ఫ్లెక్సిబిలిటీని ఇస్తున్నాడు. అంటే ఓపెనర్ గానే కాకుండా ఫినిషర్ గా కూడా తాను పనికొస్తానని నిరూపించుకున్నాడు.ఇక మొత్తంగా చూస్తే ప్రస్తుతం అందరి ఫోకస్ ఇషాన్ కిషన్ వైపే ఉంది. మిడిల్ ఆర్డర్?లో లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కుదిరేలా చూడాలన్నా, వేగంగా ఆడే సత్తా ఉన్నవాళ్లు కావాలన్నా ఇషానే బెస్ట్ ఛాయిస్. జురెల్ అదుతేమైన ఫామ్?లో ఉన్నప్పటికీ, అతన్ని ట్రావెల్ రిజర్వ్?గా లేదా బ్యాకప్?గా ఉంచే అవకాశం ఉంది. ఇక పంత్ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేసి మళ్లీ గాడిలో పడేవరకు వేచి చూడక తప్పదు. కాబట్టి న్యూజిలాండ్ సిరీస్?కు ఇషాన్ కిషన్?కే వికెట్ కీపర్?గా బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. చూడాలి మరి సెలక్టర్లు ఎలాంటి ట్విస్టులు ఇస్తారో.

# మీ పాలసీ ల్యాప్స్ అయ్యిందా మీకో సువరావకాశం



మీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పాలసీ ఏదైనా కారణం చేత నిలిచిపోయిన దాన్ని పునరుద్ధరించాలనుకుంటే ఈ వార్త మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆగిపోయిన వ్యక్తిగత పాలసీలను పునరుద్ధరించడానికి ఒక ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం జనవరి 1, 2026న ప్రారంభమైంది. మార్చి 2, 2026 వరకు కొనసాగుతుంది. ఈ రెండు నెలల్లో మీరు మీ పాత, నిలిచిపోయిన "నాన్-లింక్డ్" పాలసీలను తక్కువ ఖర్చుతో పునరుద్ధరించవచ్చు. భారీ ఆలస్య రుసుములతో భారం పడటం వల్ల ప్రజలు తరచుగా తమ పాలసీలను పునరుద్ధరించుకోవడంలో విఫలమవుతారు. ఈ కస్టమర్ సమస్యను గుర్తించి, %బా×జ% ఈసారి ఆకర్షణీయమైన రాయితీలను అందించింది. నాన్-లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లపై ఆలస్య రుసుములు 30% వరకు తగ్గిస్తోంది. గరిష్టంగా రూ.5,000 తగ్గింపు లభిస్తుంది. సూక్ష్మ బీమా పాలసీలు తీసుకున్న పేద వర్గాల వారికి, 100% ఆలస్య రుసుము మినహాయింపు అందుబాటులో ఉంది. అంటే వారు జరిమానాగా ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.చిన్న లోపం..ఖాతాలో రూ.40 కోట్లు.. రూ.1.75 కోట్ల లాభం..కట్ చేస్తే. ఈ 3 రకాల బ్యాంకు అకౌంట్లు జనవరి 1 నుంచి క్లోజ్‌క్లిష్ట పరిస్థితులు లేదా ఆర్థిక ఇబ్బందుల కారణంగా సకాలంలో ప్రీమియంలు చెల్లించలేకపోయిన పాలసీదారుల కోసం ఈ ప్రచారం అని స్పష్టం చేసింది. ప్రీమియం చెల్లింపు కాలంలో నిలిపివేసినా, కానీ ఇంకా మెచ్యూరిటీకి చేరుకోని పాలసీలను ఈ పథకం కింద పునరుద్ధరించవచ్చు. ఈ తగ్గింపు ఆలస్య రుసుముకు మాత్రమే వర్తిస్తుంది. పాలసీని పునరుద్ధరించడానికి వైద్య లేదా ఆరోగ్య పరీక్ష అవసరమైతే ఎటువంటి రాయితీలు అందించవు. ప్రకారం.. పాలసీ యాక్టివ్‌గా ఉంటేనే బీమా పూర్తి ప్రయోజనం లభిస్తుంది. పాలసీ యాక్టివ్‌గా ఉంటే మరణ ప్రయోజనం లేదా ఇతర మెచ్యూరిటీ ప్రయోజనాలను పొందడం కష్టమవుతుంది. మీ రిస్క్ కవర్‌ను పునరుద్ధరించడానికి ఈ ప్రచారం ఒక అదుతేమైన మార్గం. మీకు ల్యాప్స్ అయిన పాలసీ ఉంటే ఈ ప్రత్యేక తగ్గింపు పొందడానికి మీ సమీపంలోని బ్రాంచ్‌ను సందర్శించండి ఏజెంట్‌ను కలవండి. ఈ అవకాశం మార్చి 2, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని గుర్తించుకోండి.

# 2026లో బంగారం కంటే వెండి దూసుకుపోతుందా ఇన్వెస్టర్లు గమనించాల్సిన విషయాలు!




కేంద్ర బ్యాంకులు, ముఖ్యంగా ఫెడ్, వడ్డీ రేట్లను తగ్గించడం, ప్రపంచ ఉద్రిక్తతలపై అనిశ్చితి, మార్కెట్లో వెండి విలువను భారీగా పెంచాయి. ఇది ప్రస్తుతం బంగారం, కార్పొరేషన్ తర్వాత ప్రపంచంలో మూడవ అత్యంత విలువైన ఆస్తులలో ఒకటి. రాబడి పరంగా వెండి, బంగారాన్ని అధిగమిస్తుం ది. ఇది సంవత్సరంలో 75 శాతం కంటే ఎక్కువ రాబడిని రూ.78,950 నుండి రూ.1,38,217 వరకు అందించింది. వెండి ప్రస్తుతం ప్రపంచంలో మూడవ అత్యంత విలువైన ఆస్తులలో ఒకటి. 2026లో పెట్టుబడిదారులు ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలి ఈ ట్రెండ్‌లు తెల్ల లోహంలో మీ పెట్టుబడి లక్ష్యాలను ప్లాన్ చేసుకోవడంలో మీకు సహాయపడతాయి.167 శాతం- మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా ఫ్యూచర్స్ మార్కెట్‌లో వెండి ఈ సంవత్సరం ఇప్పటివరకు రికార్డు స్థాయిలో పెరిగింది. డిసెంబర్ 31, 2024న రూ. 95,400గా ఉన్న వెండి ఈ సంవత్సరం డిసెంబర్ 29, 2025న రూ. 2,54,100కు పెరిగింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు స్పాట్ మార్కెట్‌లో వెండి ధర డిసెంబర్ 24, 2024న %వి%29 కంటే కొంచెం ఎక్కువగా ఉండగా, డిసెంబర్ 29, 2025న దాదాపు 83కి పెరిగింది.దిగి వస్తున్న బంగారం, వెండి ధరలు.. హైదరాబాద్‌లో ఎంతో తెలుసా?ఈ లోహం పారిశ్రామిక ఆస్తిగా కీలక పాత్ర పోషించడం వల్ల ఈ తెల్ల లోహం రికార్డు స్థాయిలో ధరల పెరుగుదలకు దారితీసింది. కేంద్ర బ్యాంకులు, ముఖ్యంగా ఫెడ్, వడ్డీ రేట్లను తగ్గించడం, ప్రపంచ ఉద్రిక్తతలపై అనిశ్చితి, మార్కెట్లో వెండి విలువను భారీగా పెంచాయి. ఇది ప్రస్తుతం బంగారం,ాార్పొరేషన్ తర్వాత ప్రపంచంలో మూడవ అత్యంత విలువైన ఆస్తులలో ఒకటి. రాబడి పరంగా వెండి, బంగారాన్ని అధిగమిస్తుంది. ఇది సంవత్సరంలో 75 శాతం కంటే ఎక్కువ రాబడిని రూ.78,950 నుండి రూ.1,38,217 వరకు అందించింది.2026 సంవత్సరంలో పెట్టుబడిదారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?వెండి ధరలను ఏ ఆర్థిక ధోరణులు ప్రభావితం చేస్తాయి? కేంద్ర బ్యాంకుల వడ్డీ రేటు నిర?యాలు, ప్రపంచ ఉద్రిక్తతలు తెల్ల లోహం విలువను ఎలా ప్రభావితం చేస్తాయి? ఈ మూడు ప్రధాన ఆర్థిక ధోరణులు వెండిని పూర్తిగా మార్చేస్తాయి. ముఖ్యంగా సౌర, విద్యుత్, విద్యుత్ వినియోగ వస్తువులు, గ్రిడ్ పెట్టుబడులు పారిశ్రామిక డిమాండ్‌ను నిర్మాణాత్మకంగా బలంగా ఉంచుతాయని ఆగ్‌మాంట్‌లోని పరిశోధనా విభాగాధిపతి రెనిషా చైనాని అంచనా వేస్తున్నారు.ద్రవ్య విధానం సడలింపుతో ప్రపంచ వ ృద్ధి మందగించడం. ఇది నిజమైన వడ్డీ రేట్లను తగ్గిస్తుంది. విలువైన లోహాలకు మద్దతు ఇస్తుంది. ముఖ్యంగా చైనా ఎగుమతి నియంత్రణలు, అమెరికా క్లిష్టమైన-ఖనిజ విధానాలు సరఫరాలను దెబ్బతీస్తాయి.రాస్ మాక్స్వెల్ ప్రకారం, 2026 లో బంగారం నేరుగా అప్‌ట్రెండ్‌లో కాకుండా ఒక రేంజ్‌లో ట్రేడ్ అవుతుందని భావిస్తున్నారు. ధరలు ఔన్సుకు3,900 మరియు 5,000 మధ్య ఉంటాయని అంచనా. ప్రపంచ ఉద్రిక్తతలు లేదా ఆర్థిక సంక్షోభాలు తీవ్రమైతే, అవి ఈ స్థాయి కంటే పైకి కూడా పెరగవచ్చు. 2026లో వెండి బంగారం కంటే ముందుండటానికి ప్రధాన కారణాలు పారిశ్రామిక డిమాండ్ పెరుగుదల (సోలార్, %జు۰ఎ%లు, ఎలక్ట్రానిక్స్), నిరంతర సరఫరా కొరత, కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల కోతలు, అలాగే ప్రపంచ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు. పెట్టుబడిదారులు గమనించాల్సిన 7 ధోరణులు ఉన్నాయి. గ్లోబల్ ఎనర్జీ ట్రాన్సిషన్, ద్రవ్య విధాన సడలింపు, డీ-గ్లోబలైజేషన్, సరఫరాలలో అడ్డంకులు, ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్, నిరంతర సరఫరా లోటు, అధిక అస్థిరత ఉన్నాయి.

# అప్పట్లో 5 పైసలే లక్షను రూ 6 కోట్లు చేసిన లచ్చిందేవి స్టాక్




స్టాక్ మార్కెట్‌లో అప్పుడప్పుడు కొన్ని మ్యాజిక్స్ జరుగుతుంటాయి. అప్పట్లో కేవలం 5 పైసలు మాత్రమే ఉన్న ఒక షేర్, కేవలం ఐదేళ్లలోనే ఇన్వెస్టర్ల తలరాతను మార్చేసింది. అదే ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్. ఒకప్పుడు చిల్లర నాణెం విలువ కూడా లేని ఈ స్టాక్, నేడు మల్టీబ్యాగర్‌గా మారి లక్షాధికారులను కోటీశ్వరులుగా మార్చేసింది. ఆ అదుతే ప్రయాణం తాలూకు విశేషాలు చూస్తే కచ్చితంగా కళ్లు చెదరాల్సిందే.5 ఏళ్ల క్రితం (2020-21) ఈ షేర్ ధర కేవలం రూ. 0.05 (5 పైసలు)గా ఉంది. అయితే, ఇందులో ఆనాడు ఓ వ్యక్తి రూ.1,00,000 (లక్ష) పెట్టుబడి పెట్టి వదిలిస్తే.. ప్రస్తుతం (2025-26) ఈ షేర్ ధర విలువ రూ. 30.00లుగా మారింది.అంటే సదరు వ్యక్తి పెట్టిన రూ. 1 లక్ష పెట్టుబడి ఏకంగా రూ. 6,00,00,000 (6 కోట్లు)గా మారేదన్నమాట.గమనిక: ఇది కేవలం షేర్ ధర పెరగడమే కాకుండా, మధ్యలో కంపెనీ ప్రకటించే స్టాక్ స్ప్లిట్స్‌షేర్ల వల్ల కలిగే ప్రయోజనం కూడా ఉందని గమనించాలి. ఆసక్తికరమైన విషయాలుఅనూహ్య వ ృద్ధి: ఈ కంపెనీషేర్ విలువ ఐదేళ్లలో దాదాపు 60,000% పైగా పెరిగింది. సాధారణంగా బ్లూచిప్ కంపెనీలు ఇలాంటి వ ృద్ధి సాధించడానికి దశాబ్దాల కాలం పడుతుంది. నిలకడైన లాభాలు: కేవలం ఊహాగానాలతోనే కాకుండా, కంపెనీ ఆర్థిక ఫలితాలు కూడా మెరుగుపడటంతో ఇన్వెస్టర్లలో నమ్మకం పెరిగింది.వ ల్టీబ్యాగర్ ప్రయాణం: 2023-24 కాలంలో ఈ స్టాక్ వరుసగా అప్పర్ సర్క్యూట్లను తాకుతూ వార్తల్లో నిలిచింది.ఇన్వెస్టర్లు నేర్చుకోవాల్సిన పాఠాలు:1. ఓపికే పెట్టుబడి: 5 పైసల వద్ద ఉన్నప్పుడు కొన్న ఇన్వెస్టర్లు, మధ్యలో వచ్చే ఒడిదుడుకులకు భయపడకుండా ఐదేళ్ల పాటు హోల్డ్ చేయడం వల్లే ఈ స్థాయిలో లాభాలు పొందారు.2. పెన్నీ స్టాక్ రిస్క్: ఇలాంటి లాభాలు చూసి అన్ని పెన్నీ స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం. 100 పెన్నీ స్టాక్స్‌లో ఒకటి మాత్రమే ఇలాంటి 'మల్టీబ్యా గర్' అవుతుంది, మిగిలినవి కనుమరుగయ్యే అవకాశం ఉంది.ఐదేళ్లలో దాదాపు 60,000% పైగా పెరిగింది. సాధారణంగా బ్లూచిప్ కంపెనీలు ఇలాంటి వ ృద్ధి సాధించడానికి దశాబ్దాల కాలం పడుతుంది. నిలకడైన లాభాలు: కేవలం ఊహాగానాలతోనే కాకుండా, కంపెనీ ఆర్థిక ఐదేళ్లలో దాదాపు 60,000% పైగా పెరిగింది. సాధారణంగా బ్లూచిప్ కంపెనీలు ఇలాంటి వ ృద్ధి సాధించడానికి దశాబ్దాల కాలం పడుతుంది. నిలకడైన లాభాలు: కేవలం ఊహాగానాలతోనే కాకుండా, కంపెనీ ఆర్థిక

3. ఫండమెంటల్స్ ముఖ్యం: కంపెనీ అప్పులు తీర్చుకుంటూ, లాభాల పయనిస్తుంటేనే ఆ స్టాక్ ఎక్కువ కాలం రాణిస్తుంది.ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్ కథ స్టాక్ మార్కెట్ చరిత్రలో ఒక అదుతేం. సరైన సమయంలో సరైన స్టాక్‌ను గుర్తించి, మొండిగా వేచి ఉంటే మార్కెట్ కల్పవ ృక్షంలా మారుతుందని ఈ షేర్ నిరూపించింది. అయితే, కొత్త ఇన్వెస్టర్లు ఇలాంటి పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం శ్రేయస్కరం.

# ఆ సినిమా షూటింగ్ సమయంలో ఎన్టీఆర్‌తో గొడవ



టాలీవుడ్ నటుడు రాజీవ్ కనకాల ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తనకు, జూనియర్ ఎన్టీఆర్‌కు మధ్య స్నేహం ఎలా మొదలైందో వివరించాడు. స్టూడెంట్ నెంబర్ 1 సినిమాతో తమ మధ్య పరిచయం మొదలైందని రాజీవ్ కనకాల తెలిపాడు. వాస్తవానికి హీరోగా జూనియర్ ఎన్టీఆర్ మొదటి సినిమా నిన్ను చూడాలని కోసం ఆయనకు డబ్బింగ్ చెప్పమని రాజీవ్ కనకాలను సంప్రదించారట. అయితే తన వాయిస్ జూనియర్ ఎన్టీఆర్‌కు సరిపోదని భావించి రాజీవ్ ఆ అవకాశం వదులుకున్నాడటస్టూడెంట్ నెంబర్-1 సినిమా షూటింగ్‌లో ఇద్దరం కలిశాం. అయితే పరిచయం అయిన రెండో రోజునే ఇద్దరి మధ్య చిన్న గొడవ జరిగిందని రాజీవ్ గుర్తు చేసుకున్నాడు. తన కళ్లద్దాలపై జూనియర్ ఎన్టీఆర్ చేసిన ఓ కామెంట్‌కు రాజీవ్ కనకాల బాధపడ్డాడు. జక్కన్నకి ఈ విషయం చెప్పడంతో ఎన్టీఆర్ మరుసటి రోజు వచ్చి రాజీవ్‌ను పలకరించి, వారి మధ్య స్నేహానికి బాటలు వేశారని వివరించాడు. క్రమంగా 'రాజు గారు' అని పిలిచే స్థాయి నుంచి 'రాజాగా' అని పిలిచేంత స్నేహితులమయ్యామని రాజీవ్ కనకాల తెలిపాడు. అప్పటి నుంచి తనకు, ఎన్టీఆర్‌కు మధ్య ఉన్న స్నేహం.. ఇప్పటికీ కొనసాగుతోందని రాజీవ్ కనకాల స్పష్టం చేశాడుజూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రచారం సమయంలో జరిగిన ప్రమాదం గురించి కూడా రాజీవ్ కనకాల ప్రస్తావించాడు. ఆ ప్రమాదం జరిగినప్పుడు తాను కూడా జూనియర్ ఎన్టీఆర్‌తో పాటు వాహనంలో ఉన్నానని, బయటకు ఎలాంటి గాయాలు కాకపోయినా, అంతర్గతంగా కంప్రెషన్స్ వంటి సమస్యలు ఎదుర్కొన్నానని తెలిపాడు. ఆ ప్రమాదంలో వాహనంలో ఉన్న వారందరూ ప్రాణాలతో బయటపడటం అదృష్టమని రాజీవ్ అన్నాడు. జూనియర్ ఎన్టీఆర్‌కు కూడా పెద్ద గాయాలు అయ్యాయని, అయితే చికిత్సతో ఆయన చాలావరకు కోలుకున్నారని చెప్పాడు. మరోవైపు ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. అతడు అంటే తనకు చాలా ఇష్టమైన వ్యక్తి అని రాజీవ్ కనకాల అన్నాడు. అడవిరాముడు సినిమాలో మాత్రమే ప్రభాస్‌తో కలిసి నటించానని, అందులో ఆయనను ఆటపట్టించే కామెడీ విలన్ పాత్ర పోషించానని తెలిపాడు. ప్రభాస్ చాలా కూల్ పర్సన్ అని తెలిపాడు. ఆ తర్వాత మళ్ళీ ప్రభాస్‌తో కలిసి నటించే అవకాశం రాలేదని చెప్పాడు.

# అప్పుడు రూ. 500 ఇప్పుడు రూ. 4 కోట్ల రెమ్యునరేషన్



సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది హీరోయిన్స్ స్టార్స్ గా రాణిస్తున్నారు. హీరోలకు సమానంగా నటనతోనే కాదు రెమ్యునరేషన్ కూడా హీరోలకు సమానంగా అందుకుంటూ దూసుకుపోతున్నారు. చాలా మంది కొత్త భామలు సినిమాలు చేస్తూ మెప్పిస్తున్నారు. ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ డామ్ సొంతం చేసుకుంటున్నారు. ఒక్క భాషలోనే కాదు.. నాలుగు ఐదు భాషల్లో సినిమాలు చేస్తున్నారు. అలాగే పాన్ ఇండియా సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. కొత్త ముద్దుగుమ్మలు ఎంట్రీ ఇవ్వడంతో కొంతమంది హీరోయిన్స్ కు అవకాశాలు తగ్గాయి. వారిలో ఈ అమ్మడు ఒకరు. ఒకానొక సమయంలో హీరోయిన్ గా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది.. ఇప్పుడు అంతగా అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. కెరీర్ బిగినింగ్ లో రూ. 500 రెమ్యునరేషన్ తీసుకున్న ఆమె ఇప్పుడు కోట్ల రూపాయిలు అందుకుంటుంది.మలయాళ చిత్రంతో నటిగా కెరీర్ మొదలు పెట్టింది నటి కీర్తి సురేశ్. తండ్రి నటన వారసత్వం ఉన్నా.. తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును చెప్పుకుంది ఈ ముద్దుగుమ్మ. తక్కువ సమయంలోనే విజయవంతమైన చిత్రాల్లో నటించి నటిగా మంచి మార్కులు కొట్టేసింది కీర్తి. రామ్ పోతినేని హీరోగా నటించిన నేను శైలజ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈ చిన్నది ఇక్కడి ప్రేక్షకులను సైతం మెస్మరైజ్ చేసింది. ఇక మహానటి సినిమాతో కీర్తి ఒక్కసారిగా దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ సినిమాలో అచ్చంగా సావిత్రిలా కనిపించి తన నట విశ్వరూపాన్ని చూపించింది. ఈ సినిమాకు కీర్తి ఏకంగా జాతీయ ఉత్తమ నటి అవార్డును అందుకుంది. అయితే జాతీయ స్థాయిలో ఉత్తమ నటిగా అవార్డు అందుకొని.. ప్రస్తుతం రూ. కోట్లలో రెమ్యునరేషన్ తీసుకుంటున్న కీర్తి సురేశ్ తొలి సంపాదన ఎంతో తెలుసా..?ఆ హీరో యాక్టింగ్‌కు ఫిదా అయ్యాను..

కేవలం రూ. 500 గతంలో ఓ ఇంటర్వ్యూలో కీర్తి సురేశ్ ఈ విషయాన్ని తానే స్వయంగా తెలిపింది. అయితే కీర్తి సురేశ్ చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసిన విషయం తెలిసిందే.. చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసిన సమయంలో నిర్మాతలు తనకు డబ్బుల కవర్ ఇచ్చేవారట.. దాన్ని తాను తీసుకొని నేరుగా తన తండ్రికి ఇచ్చేదట. దీంతో అందులో ఎంత డబ్బు ఉండేదో కీర్తికి తెలిసేది కాదని చెప్పుకొచ్చింది. కానీ ఓసారి కాలేజీలో ఫ్యాషన్ డిజైనింగ్ చేసినందుకుగాను రూ. 500 ఇచ్చారంట..దీంతో ఆ డబ్బును కీర్తి నేరుగా అందుకున్నా.. అందుకే తన ఊహ తెలిసిన మొదటి సంపాదన ఈ రూ. 500 అనే చెప్పుకొచ్చింది కీర్తి సురేశ్. అందుకే బాల నటిగా వచ్చిన రెమ్యునరేషన్ కాకుండా రూ.500 తన తొలి సంపాదనగా భావిస్తున్నట్లు కీర్తి తెలిపింది అయితే ఆ డబ్బును కూడా కీర్తి తన పాకెట్ మనీ కోసం వాడుకోకుండా తన తండ్రికే ఇచ్చేసిందట. ప్రస్తుతం కీర్తిసురేష్ లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో మెప్పిస్తుంది. ఈ అమ్మడు ఒకొక్క సినిమాకు రూ. 3 నుంచి రూ. 4 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుకుంటుంది.

# డబుల్ సంబరాలు రెండోసారి తండ్రైన హీరో ఆది సాయి కుమార్



యంగ్ హీరో ఆది సాయి కుమార్. చాలా కాలంగా సక్సెస్ కోసం ఎదురుచూశాడు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ హిట్ మాత్రం అందుకోలేకపోయాడు. రీసెంట్ గా శంబాల సినిమాతో భారీ హిట్ అందుకున్నాడు. 25 సినిమాలు చేసిన ఆదికి హిట్లు మాత్రం మూడు నాలుగే.. ఎట్టకేలకు శంబాల సినిమాతో ఆది ఖాతాలో హిట్ పడింది. ఇంట్రెస్టింగ్ కంటెంట్ తో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకోవడంతో ఆది అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఆది ఇంట్లో సంబరాలు డబుల్ అయ్యాయి. ఓ సంతోషకరమైన వార్తతో ఆది కుటుంబం ఆనందంలో తేలిపోతుంది. ఆది భార్య పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.2014 డిసెంబరులో రాజమండ్రి కి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అరుణను ఆది సాయి కుమార్ వివాహం చేసుకున్నాడు. ఈ లవ్లీ కపుల్ కు ముందుగా ఒక కూతురు. తాజాగా (2026 ప్రారంభంలో) రెండో బిడ్డగా మెగా బిడ్డకు జన్మనిచ్చారు ఈ జంట. దాంతో సాయి కుమార్ ఇంట సంబరాలు జరుగుతున్నాయి. ఇక ఆది సాయి కుమార్ సినీ కెరీర్ గురించి చెప్పాలంటే.. 2011లో "ప్రేమ కావాలి" సినిమాతో హీరోగా డెబ్యూ చేశాడు. ఈ సినిమా సూపర్ హిట్ అయింది, ఆది బెస్ట్ మేల్ డెబ్యూ అవార్డులు (ఫిలింఫేర్,) గెలుచుకున్నాడు.తర్వాత లవ్లీ, సుకుమారుడు (2013), గలిపటం (2014), గరం (2016), శమంతకమణి (2017), బ్లాక్ (2022), తీస్ మార్ ఖాన్ (2022) వంటి సినిమాలు చేశారు. చాలా సినిమాలు ఫ్లాప్ అయినా, ఆది నటనకు మంచి పేరు ఉంది. ఇక సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన శంబాల సినిమాతో మరో హిట్ అందుకున్నాడు. ఆది కేవలం నటుడు మాత్రమే కాదు..ఆది క్రికెట్ ప్లేయర్ కూడా..

# 44 ఏళ్ల వయసులో రివీల్ చేసిన బ్యూటీ



ప్రస్తుతం సినీప్రియులతోపాటు సెలబ్రెటీలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తుంది త్రిష. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీరంగంలో చక్రం తిప్పుతుంది ఈ ముద్దుగుమ్మ. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ అమ్మడు.. ఇప్పటికీ వరుస సినిమాలతో అలరిస్తుంది. తాజాగా ఈ బ్యూటీ అందానికి సీక్రెట్స్ రివీల్ చేసింది.దాదాపు రెండు దశాబ్దాలుగా సినీరంగంలో చక్రం తిప్పుతున్న హీరోయిన్ త్రిష. తెలుగు, తమిళంలో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు.. ఇప్పటికీ వరుస సినిమాలతో అలరిస్తుంది. తాజాగా 44 ఏళ్ల వయసులో తన అందానికి సీక్రెట్స్ రివీల్ చేసింది. ఇంతకీ త్రిష ఏం చెప్పిందో తెలుసుకుందామా. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీరంగంలో చక్రం తిప్పుతున్న హీరోయిన్ త్రిష. తెలుగు, తమిళంలో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు.. ఇప్పటికీ వరుస సినిమాలతో అలరిస్తుంది. తాజాగా 44 ఏళ్ల వయసులో తన అందానికి సీక్రెట్స్ రివీల్ చేసింది. ఇంతకీ త్రిష ఏం చెప్పిందో తెలుసుకుందామా.పొన్నియన్ సెల్వన్ సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్ లో అందరి దృష్టిని ఆకర్షించింది త్రిష. దీంతో ఆమెకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం చిరుతో కలిసి విశ్వంభర చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలోనూ వరుస సినిమాలు చేస్తూ కుర్ర బ్యూటీలకు పోటీనిస్తుంది. పొన్నియన్ సెల్వన్ సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్ లో అందరి దృష్టిని ఆకర్షించింది త్రిష. దీంతో ఆమెకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం చిరుతో కలిసి విశ్వంభర చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలోనూ వరుస సినిమాలు చేస్తూ కుర్ర బ్యూటీలకు పోటీనిస్తుంది.త్రిష తన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి సైక్లింగ్, స్విమ్మింగ్, యోగ సాధన చేస్తుంది. ప్రతి రోజూ మిస్ కాకుండా ఈ పనులన్నింటిని చేస్తుంది. యోగా తన అందానికి ప్రధాన కారణం అంటుంది త్రిష. ఉదయం నిద్రలేవగానే ఎప్పుడూ వేడి నీటిని తీసుకుంటుంది. త్రిష తన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి సైక్లింగ్, స్విమ్మింగ్, యోగ సాధన చేస్తుంది. ప్రతి రోజూ మిస్ కాకుండా ఈ పనులన్నింటిని చేస్తుంది. యోగా తన అందానికి ప్రధాన కారణం అంటుంది త్రిష. ఉదయం నిద్రలేవగానే ఎప్పుడూ వేడి నీటిని తీసుకుంటుంది.సయంత్రం దానిమ్మ రసం తాగుతుంది. త్రిష భోజనం తర్వాత తాజా నారింజ రసం తాగుతుంది. ఇవి ఆమె చర్మాన్ని తేమగా ఉంచుతుంది. త్రిష ఎప్పుడూ ఉప్పు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తినదు. షూటింగ్ కోసం తీసుకునే ఆహారంతో సహా బయటి ఆహారాన్ని కూడా తినదు. సాయంత్రం దానిమ్మ రసం తాగుతుంది. త్రిష భోజనం తర్వాత తాజా నారింజ రసం తాగుతుంది.


# ఒకే జిమ్‌లో వర్కౌట్స్ చేసేవాళ్ళం

భరణి.. బిగ్ బాస్ తర్వాత మరోసారి పాపులర్ అయ్యాడు.. విలన్ గా సినిమాల్లో నటించి మెప్పించిన భరణి.. బిగ్ బాస్ లో మెప్పించాడు.సీజన్



9 మధ్యలో ఎలిమినేట్ అయ్యి ఆతర్వాత మరోసారి హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చి ఆకట్టుకున్నాడు. చాలా వారాలు కొనసాగిన భరణి చివరో ఎలిమినేట్ అయ్యాడు. హౌస్‌లో పెద్ద దిక్కుగా ఉండి తన ఆటతో మెప్పించాడు. బిగ్ బాస్ తర్వాత తిరిగి సినిమాల్లో బిజీ అయ్యాడు భరణి. అలాగే పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నాడు భరణి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో భరణి మాట్లాడుతూ.. ఓ హీరో గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. ఆ స్టార్ హీరో అందరితో కలిసి భోజనం చేస్తాడని, ఎంతో ఒదిగి ఉంటాడని అన్నారు. ఆ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇంతకూ ఆ హీరో ఎవరంటే..ఓ ఇంటర్వ్యూలో భరణి మాట్లాడుతూ.. బాహుబలి చిత్ర నిర్మాణ సమయంలో ప్రభాస్ గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బాహుబలి సినిమాకు ముందు, భరణి, ప్రభాస్ ఒకే స్లిమ్ జిమ్లో కలిసి వ్యాయామం చేసేవారట. అయితే, బాహుబలి సెట్‌లో మార్తాండ వర్మ అనే పాత్రలో ఉన్న భరణిని ప్రభాస్ గుర్తుపట్టలేదని భరణి తెలిపారు. ఈ విషయాన్ని తాను ప్రభాస్‌కి చెప్పే అవకాశం ఉన్నా.., అక్కడ షూటింగ్ హడావిడి, రమ్యకృష?, నాజర్, సత్యరాజ్ లాంటి పెద్ద నటులు అలాగే వందల మంది జూనియర్ ఆర్టిస్టుల షూటింగ్ హడావిడిలో చెప్పలేకపోయానని పేర్కొన్నారు భరణి. బాహుబలి షూటింగ్ లో ప్రభాస్ టేబుల్ వద్ద భరణికి ప్రత్యేకంగా ప్లేట్ పెట్టడం తనను ఎంతగానో ఆశ్చర్యపరిచిందని భరణి గుర్తు చేసుకున్నారు. అప్పటికే ప్రభాస్ ఒక పెద్ద స్టార్‌గా ఎదిగి ఉన్నప్పటికీ, అందరితో సమానంగా కూర్చుని భోజనం చేయాలనే ఆయన మంచితనం తనను ఆకట్టుకుందని అన్నాడు భరణి.రాజమౌళి గారి సెట్‌లో ఆర్టిస్ట్ లను ఎంతో బాగా చూసుకుంటారని భరణి తెలిపాడు. చిన్న నటులు, పెద్ద నటులు అనే భేదం లేకుండా దర్శకుడు రాజమౌళి, రమా రాజమౌళి, వల్లీ వంటి వారితో పాటు చిత్ర బృందమంతా ఒకేచోట కూర్చుని భోజనం చేస్తారని తెలిపారు. రమా రాజమౌళి స్వయంగా యాక్టర్స్ అవసరాలను చూసుకుంటారని, టచ్-అప్‌లు, ఆభరణాల వంటివి కూడా ఆమె స్వయంగా సెట్ చేస్తారని, షాట్‌లోకి వెళ్లే ముందు ఎటువంటి ఆందోళన లేకుండా చూసుకుంటారని భరణి చెప్పుకొచ్చాడు. రాజమౌళి గారి సినిమాలలో ఒకసారి నటించినంత మాత్రాన మళ్ళీ అవకాశం వస్తుందని అనుకోవడం పొరపాటు అని భరణి అన్నారు. రాజమౌళి తన పాత్రకు ఎవరైతే సరిపోతారో వారిని మాత్రమే ఎంచుకుంటారని, అది ఒక చిన్న పాత్ర అయినా, ఒక షాట్ క్యారెక్టర్ అయినా సరే, సరైన నటుడిని ఎక్కడ ఉన్నా వెతికి పట్టుకుంటారని భరణి చెప్పుకొచ్చాడు..

# ఆ ఇద్దరు హీరోలతో సినిమాలు చేయాలనుంది.



ఒకప్పుడు స్టార్ హీరోగా రాణించి ఇప్పుడు సహాయక పాత్రలు చేస్తున్నాడు నటుడు శ్రీకాంత్. ఇపుడు ఆయన కొడుకు రోషన్ గా హీరోగా సినిమాలు చేస్తున్నాడు. నిర్మల కాన్వెంట్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోషన్. రీసెంట్ గా ఛాంపియన్ సినిమాతో హిట్ అందుకున్నాడు. కొడుకు విజయంతో హీరో శ్రీకాంత్ ఆనందంలో తేలిపోతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. టాలీవుడ్‌లోని పలువురు ప్రముఖ నటులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు శ్రీకాంత్. తన రెమ్యూనరేషన్ ఇప్పుడు మెరుగ్గా ఉందని, ముఖ్యంగా టెన్షన్స్ లేకుండా పనిచేయడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. దాదాపు 25 సంవత్సరాలు హీరోగా కొనసాగిన తర్వాత, ఇప్పుడు తన కుమారుడు రోషన్ కెరీర్‌ను చూసుకుంటూ, తాను రిలాక్స్‌గా సినిమాలు చేయాలనుకుంటున్నానని తెలిపారు శ్రీకాంత్.కోట బొమ్మాళి వంటి విభిన్న పాత్రలు, కొత్త కాన్సెప్ట్‌లతో చిత్రాలను ఎంచుకోవాలని చూస్తున్నా అని అన్నారు శ్రీకాంత్. ఓటీటీల రాకతో ప్రొడ్యూసర్లకు, నటులకు కొత్త అవకాశాలు లభించాయని ఆయన పేర్కొన్నారు. చిన్న చిన్నవాళ్లతో చాలా చేశాను అని ఆయన అన్నారు. గతంలో ఈవీవీ సత్యనారాయణ, కె. రాఘవేంద్రరావు వంటి దిగ్గజ దర్శకులతో పనిచేసినట్లు గుర్తు చేసుకున్నారు. దాసరి నారాయణరావుతో కలిసి నటించినప్పటికీ, ఆయన దర్శకత్వంలో పనిచేయలేకపోయానని తెలిపారు. అలాగే ఎన్టీఆర్, శోభన్ బాబు వంటి గొప్ప నటులతో కలిసి పనిచేసే అవకాశం రాలేదని ఆయన ప్రస్తావించారు. నాగేశ్వరరావు, కృష?ంరాజు, కృష?, చిరంజీవి, వెంకటేష్, నాగార్జున, బాలకృష? వంటి వారితో నటించినట్లు తెలిపారు.చిరంజీవి, రామ్ చరణ్ గురించి మాట్లాడుతూ.. చరణ్ కు చిరంజీవి పోలికలే ఉన్నాయి ఎక్కువ అని ఆయన అన్నారు. ఆర్టిస్టులను గౌరవించడం, సెట్‌లో భోజన ఏర్పాట్లు, యూనిట్‌లోని అందరినీ చక్కగా చూసుకోవడం వంటి విషయాల్లో ఇద్దరూ ఒకేలా ఉంటారని పేర్కొన్నారు. రామ్ చరణ్‌ను మెచ్యూర్డ్ గయ్, వెరీ ఇంటెలిజెంట్, డీసెంట్ పర్సన్ గా అని ప్రశంసలు కురిపించారు. చరణ్ తనను అన్న అని పిలుస్తారని, వారి మధ్య మంచి అనుబంధం ఉందని శ్రీకాంత్ పంచుకున్నారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ గురించి మాట్లాడుతూ.. తారక్ నాకు ఎప్పటినుంచో తెలుసు.. మేము ఫస్ట్ బిగినింగే మా ఇంటి పక్కన శ్రీనగర్ కాలనీలో ఉండేవాడు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com